www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

UDYAM - TS-25-0027265

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

మీకు జర్నలిజంపై ఆసక్తి ఉందా.. అయితే ఆ అవకాశాన్ని మీకు మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహన ఉంటే చాలు. సమాజహితమే లక్ష్యంగా వేసే తొలిఅడుగే ఈ తొలిఅడుగు దినపత్రిక ముఖ్య ఉద్దేశం, ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతు, అవినీతిపై సమర శంఖాన్ని పూరిస్తున్న తొలిఅడుగు దినపత్రికలో పనిచేయుటకు ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మెదక్, హైదరబాద్ జిల్లాలు, నియెజకవర్గాలలో పనిచేయుటకు ఇన్‌చార్జిలు మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

సంప్రదించవలసిన నెం.
944 0884 331

హైదరాబాద్, అమరావతి | సంపుటి : 02 | సంచిక : 47 | శుక్రవారం 25 జూలై 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 08 | వెల: 04



# దేశానికి దిక్సూచిలా కులగణన సర్వే

- కులగణన.. 88 కోట్ల పేజీల్లో సర్వే డేటా
- ఓబీసీల కోసం ప్రధాని మోదీ మనస్ఫూర్తిగా చేసిందేమీ లేదు
- దేశం కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే త్యాగాలు చేసింది
- తెలంగాణ మోడల్ అంటే ఏమిటో తెలిపేందుకే ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- దేశానికి ఒక దశ దిశను చూపించేలా ఈ కుల గణన సర్వే చేపట్టాం
- దాదాపు వందేళ్ల తర్వాత కుల గణన ప్రక్రియ నిర్వహించాం

న్యూఢిల్లీ

"తెలంగాణలో కులగణన సర్వే ప్రక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చింది" అని అన్నారు. పుట్టుకతో ప్రధాని నరేంద్ర మోదీ ఓబీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ ఓబీసీ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఓబీసీల కోసం ప్రధాని మోదీ మనస్ఫూర్తిగా చేసిందేమీ లేదని కుండబద్దలు కొట్టారు. అయితే దేశం కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే - మిగతా3లో



## దూసుకొచ్చిన పాక్ డ్రోన్లు

- పేల్చిసిన భారత భద్రతా బలగాలు
- ఈ ఆపరేషన్‌లో అదుపులోకి మొత్తం ఆరు డ్రోన్లు
- వాటిల్లో మూడు డ్రోన్లు ఏరియల్ ఫొటోగ్రఫీ,వీడియోల్ని తీసేందుకు ఉపయోగించే డీజీఐ మావిక్ డ్రోన్‌లు
- భారత భద్రతా బలగాలు చేపట్టిన ఈ ఆపరేషన్లు పాకిస్తాన్ ప్రేరిత నార్కో-టెర్రర్ నెట్‌వర్క్‌లపై గట్టి దెబ్బ



## భారత్-యూకే మధ్య కీలక ట్రేడ్ డీల్

- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు
- ఇండియా, ఇంగ్లాండ్ మధ్య కీలక వాణిజ్య ఒప్పందం
- బ్రిటన్, భారత్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం
- భారత్‌లో త్వరలో ఆరు బ్రిటన్ వర్సిటీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు
- ఇరుదేశాల సేవల రంగం.. ఆర్థిక, సాంకేతిక రంగాలకు ఊతమిస్తుంది

## ఫిన్‌టెక్, స్మార్ట్ మొబిలిటీ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ



- 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పం
- భౌగోళికంగా చిన్నదైనా.. ఆశయాలు, ఆచరణలో తెలంగాణ చాలా పెద్దది
- "2024 – 25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది
- ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది
- రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

## పెన్షన్‌ల పంపిణీలో కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి



- పింఛన్లు అందించడం సామాజిక బాధ్యత
- పింఛన్ లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా పెన్షన్ అందించేందుకు నూతన టెక్నాలజీని ఉపయోగించుకోవాలి
- పేదరిక నిర్మూలన కోసం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా క్యాంటీన్‌లు ఇస్తున్నాం
- ప్రమాద బీమా ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- పెన్షన్ల పంపిణీపై ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క సమీక్ష

హైదరాబాద్

పెన్షన్‌ల పంపిణీలో కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. పింఛన్ లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా పెన్షన్ అందించేందుకు నూతన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. పింఛన్లు అందించడం సామాజిక బాధ్యత అని ఉద్ఘాటించారు. చేయూత పెన్షన్ల పంపిణీపై ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క గురువారం - మిగతా3లో




## నకిలీ ఓటర్లను మేము ఎలా అనుమతిస్తాం?

- "మన దేశ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం తల్లి లాంటిది
- దానికి అనుగుణంగానే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాం

# రాష్ట్రంలో భారీ వర్షాలు.. అప్రమత్తంగా ఉండాలి



- అన్ని జిల్లాల కలెక్టర్లకు సీఎం ఆదేశాలు
- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలి
- భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలి
- ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు
- గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు

హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. ఢిల్లీలో ఉన్న ఆయన సీఎంవో అధికారులతో మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెరువులు, కుంటలు నిండిపోయి వరద ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, - మిగతా3లో

## ఛత్తీస్‌గఢ్‌లో 51 మంది మావోయిస్టుల లొంగుబాటు!

- సుక్మా జిల్లాలో లొంగిపోయిన మావోయిస్టులు
- 2024 నుంచి ఇప్పటివరకు బీజాపుర్ జిల్లాలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 185 మంది మావోయిస్టులు హతమయ్యారు
- 803 మంది అరెస్టు కాగా.. 431 మంది లొంగిపోయారు

# రష్యా విమానం కూలిపోయింది..

- ప్రమాద సమయంలో ఐదుగురు చిన్నారులు సహా 49 మంది
- ఒక్కరు కూడా ప్రాణాలతో బయటపడినట్లు తెలియలేదన్న అధికారులు
- ఘటనా స్థలంలో భారీగా ఎగిసిపడుతున్న మంటలు



రష్యాలో ప్రయాణికుల విమానం ఒకటి కూలిపోయింది. ఎయిర్ పోర్టులో ల్యాండింగ్ కుదరకపోవడంతో పైలట్లు చుట్టూ తిరిగి మరోమారు ప్రయత్నించే క్రమంలో విమానం కూలిపోయినట్లు సమాచారం. తొలుత ఈ విమానానికి సంబంధించి మిస్సింగ్ ప్రకటన చేసిన అధికారులు.. కాసేపటికే విమానం కూలిపోయిందని వెల్లడించారు. గాలింపు చర్యలు చేపట్టిన ఎమర్జెన్సీ టీమ్ ఈ విమాన శకలాలను గుర్తించిందని తెలిపారు. ఎయిర్ పోర్టుకు సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం చోటుచేసుకుందని వివరించారు. ఘటనా స్థలంలో భారీగా మంటలు ఎగిసి పడుతున్నాయని, ప్రమాద తీవ్రతను గమనిస్తే ప్రయాణికులలో ఒక్కరు కూడా ప్రాణాలతో బయటపడే అవకాశం లేదని చెప్పారు. అంగారా ఎయిర్‌లైన్‌కు చెందిన ఏఎన్-24 విమానం గురువారం ఉదయం బ్లాగోవెష్‌చెన్స్క్ నుంచి చైనా సరిహద్దుల్లో ఉన్న టిండా ప్రాంతానికి బయల్దేరింది. ఇందులో ఐదుగురు చిన్నారులతో పాటు మొత్తం 49 మంది ప్రయాణికులు ఉన్నారు. టిండాలోని ఎయిర్

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

# నకిలీ ఓటర్లను మేము ఎలా అనుమతిస్తాం?

**ఢిల్లీ:** బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. ప్రతిపక్షాల విమర్శలపై తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. నకిలీ ఓటర్లను ఎలా అనుమతిస్తామంటూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమర్థించుకుంది. ఈమేరకు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్‌కుమార్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. “మన దేశ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం తల్లి లాంటిది. దానికి అనుగుణంగానే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాం. ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేశాం. విమర్శలు, వివాదాలకు భయపడి రాజ్యాంగానికి వ్యతిరేకంగా మేం ఎలా పనిచేయగలం? చనిపోయిన ఓటర్ల పేరుతో నకిలీ ఓట్లను ఎలా అనుమతిస్తాం? శాశ్వతంగా వలస వచ్చిన వారు, రెండు ప్రాంతాల్లో ఓటు రిజిస్టర్ చేసుకున్న వారు, విదేశీయులతో ఎలా ఓటు వేయిస్తాం? పారదర్శక పనితీరు కోసం ప్రక్షాళన చేయకూడదా? రాజకీయ




సిద్ధాంతాలకు అతీతంగా దేశ పౌరులంతా ఈ ప్రశ్నలపై పునరాలోచన చేయాలి” అని సీఈసీ తన ప్రకటనలో సూచించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణలో కీలక విషయాలు బయటపడ్డాయి. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజకవర్గాలకు మారినట్లు ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండు చోట్ల ఓటు నమోదు చేసుకున్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు రాష్ట్రంలో 7.89 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. ఇప్పటివరకు 7.68 కోట్ల మంది వివరాలను సేకరించినట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. ఆగస్టు 1 నుంచి ముసాయిదా ఎన్నికల జాబితా ప్రచురించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇప్పటికే వీటికి సంబంధించిన వివరాలను రాష్ట్రంలోని 12 ప్రధాన పార్టీలతో పంచుకున్నామని, తద్వారా పేర్లను ఎందుకు తొలగించామో అందరికీ తెలుస్తుందని పేర్కొంది. సెప్టెంబర్ 1 వరకు సామాన్యులు సహా ఎవరైనా అభ్యంతరాలు తెలపవచ్చని సూచించింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉంది.

# నాలుగోరోజూ సాగని చర్చ..

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నాలురోజు కూడా ఎలాంటి చర్చా లేకుండానే ముగిశాయి. ప్రతిపక్ష ఎంపీల నిరసనలు, రభస కొనసాగడంతో వరుసగా గురువారం కూడా సమావేశాలో గందరగోళం పరిస్థితులు నెలకొన్నాయి. సభా కార్యకలాపాలకు తీవ్ర అవరోధం ఏర్పడడంతో రాజ్యసభ లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడ్డాయి.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా నాలుగోరోజు గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. వాయిదా తీర్మానాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చకు పట్టుబట్టారు. స్పీకర్ ఓం బిర్లా ఎంత నచ్చజెప్పినా సభ్యులు వినిపించుకోలేదు. సభలో తమ నిరసనలు కొనసాగించారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. విపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో లోక్‌సభను మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అయితే మధ్యాహ్నం సభ ప్రారంభమైనప్పటికీ అదే పరిస్థితి కొనసాగింది. దీంతో సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అటు రాజ్యసభలోనూ ఇదే



పరిస్థితి కొనసాగింది. విపక్ష సభ్యుల నిరసనల మధ్యే ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి.

**విపక్షాల ప్రధాన డిమాండ్లు**

బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాకు ప్రత్యేక నిశిత సవరణ (సర్) చేపట్టడం, పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించడం వంటి అంశాలపై వెంటనే చర్చను చేపట్టాలన్న విపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎడారి దేశంలో ఇసుక కొరత..

# విదేశాల నుంచి దిగుమతి!

**ఇంటర్నెట్‌డెస్క్:** ఏడారి దేశం అనగానే చటుక్కున గుర్తొచ్చేది సౌదీ అరేబియా ఆ దేశ భూభాగంలో 95 శాతం ఎడారే. అలాంటి దేశంలో ఇసుక కొరత అంటే ఆశ్చర్యంగా ఉంది కదూ. నిజమే.. సౌదీ అరేబియా ఇతర దేశాల నుంచి ఇసుకను దిగుమతి చేసుకుంటోంది. ఎందుకో తెలుసా..? అక్కడ లభించే ఇసుక నిర్మాణాలకు ఉపయోగపడకపోవడమే. విజన్ 2030లో భాగంగా సౌదీ అరేబియా భారీ కట్టడాలను నిర్మిస్తోంది. వీటికి అవసరమైన ఇసుకను ఆస్ట్రేలియా, చైనా, బెల్జియం దేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. సౌదీ ఎదుర్కొంటున్న సమస్య భవిష్యత్‌లో మరిన్ని దేశాలకు వ్యాపించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**ఎడారి ఇసుక ఎందుకు పనికిరాదు?**

ఎడారిలో కనుచూపు మేరలో ఇసుకే కనిపిస్తుంది. కానీ, అందులో కొంచెం కూడా నిర్మాణాలకు వినియోగించలేం. ఎందుకంటే.. ఎడారి ఇసుక చాలా మృదువుగా ఉంటుంది. అంతేకాకుండా నిరంతరం వీచే గాలుల వల్ల కోతకు గురై.. ఇసుక రేణువులు గుండ్రంగా మారిపోతాయి. ఇలాంటి ఇసుకను సిమెంట్‌తో కలిపినా గట్టితనం రాదు. నిర్మాణాల్లో కరుకుగా, పలకలుగా ఉండే ఇసుకను వినియోగించడం ఉత్తమం. ఇలాంటి ఇసుక సాధారణంగా నదీ గర్భంలోనూ, సరస్సుల్లోనూ, లేదంటే సముద్ర గర్భంలో దొరుకుతుంది. అయితే, సముద్రంలోని ఇసుక లవణాలు కలిగి ఉండటం వల్ల



చాలా మంది నిర్మాణాల్లో వినియోగించేందుకు వెనకడుగు వేస్తుంటారు.

**కీలక ఎగుమతిదారుగా ఆస్ట్రేలియా**

ఓఈసీ (అబ్జర్వేటరీ ఆఫ్ ఎకనామిక్ కాంప్లెక్సిటీ) వరల్డ్ నివేదికల ప్రకారం.. ప్రపంచంలో కీలక ఇసుక ఎగుమతి దేశాల్లో ద్వీపదేశం ఆస్ట్రేలియా నిలిచింది. 2023లో అత్యధికంగా 273 మిలియన్ డాలర్ల విలువైన ఇసుకను విదేశాలకు ఎగుమతి చేసి.. రెండో అతిపెద్ద ఇసుక ఎగుమతిదారు దేశంగా నిలిచింది. తొలి స్థానంలో అమెరికా ఉంది. సౌదీ అరేబియా దాదాపు 140 మిలియన్ డాలర్ల ఇసుకను ఆస్ట్రేలియా నుంచి కొనుగోలు చేసింది. దీనిని ఎర్రసముద్రం, నియోమ్, క్విడ్డియా ప్రాజెక్టులకు వినియోగించింది.

**సౌదీ ఒక్కటే కాదు..!**

కేవలం సౌదీ అరేబియా మాత్రమే ఇసుకను దిగుమతి చేసుకోవడం లేదు. ఆ జాబితాలో యునైటెడ్ ఎమిరేట్స్, ఖతార్ కూడా ఉన్నాయి. ఇటీవల దుబాయ్, అబుదాబి లాంటి నగరాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో భారీ మొత్తంలో ఇసుక కొరత ఏర్పడింది. భవనాలు బలంగా, ఎక్కువకాలం ఉండాలన్న ఉద్దేశంతో నాణ్యమైన ఇసుకను విదేశాల నుంచి దిగుమతి చేసుకొని నిర్మాణాల్లో వినియోగిస్తున్నారు.

**ఇసుక సంక్షోభం.. పెద్ద సమస్యే..!**

ఇసుక సంక్షోభం కేవలం పశ్చిమాసియా దేశాలకే పరిమితం కావడం లేదు. యూఎన్‌ఈపీ నివేదిక ప్రకారం.. ప్రపంచ వ్యాప్తంగా ఏడాదికి 50 బిలియన్ టన్నుల ఇసుకను వినియోగిస్తున్నారు. భారీగా ఇసుక తవ్వకాలు చేపడితే.. కట్టడాలకు వినియోగించే ఇసుక పరిమాణం భవిష్యత్‌లో తగ్గిపోయే అవకాశం ఉంది. దీనినే ఇసుక సంక్షోభంగా నిపుణులు చెబుతున్నారు. ఈ సమస్య ప్రపంచ దేశాలన్నింటికీ విస్తరించకముందే.. జాగ్రత్త పడాలని హెచ్చరిస్తున్నారు. ఇసుకకు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని చెబుతున్నారు. రాళ్లను పిండి చేసి (ఎమ్-శాండ్) కట్టడాల్లో వినియోగించుకోవాలని సూచిస్తున్నారు.

## భారత్-యూకే మధ్య కీలక ట్రేడ్ డీల్

భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ యూకే పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇవాళ లండన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో మోదీ భేటీ అయ్యారు. ఈ భేటీలో రెండు దేశాల మధ్య కీలక ట్రేడ్ డీల్ కుదిరింది. భారత్-యూకేల మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పై ఇరుదేశాలూ సంతకాలు చేశాయి. ప్రధాని మోదీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇదరుదేశాల వాణిజ్య శాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. కాగా, భారత్-యూకేల మధ్య ఈ వాణిజ్య ఒప్పందం కోసం జరిపిన చర్చలు ముగిసినట్లు ఇరు దేశాలు మే 6న ప్రకటించిన విషయం తెలిసిందే. 2030 నాటికి ఈ రెండు ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్యాన్ని 120 బిలియన్ డాలర్లకు రెట్టింపు చేసేదిగా ఈ ఒప్పందం ఉంది. తోలు, పాదరక్షలు, దుస్తులు వంటి ఉత్పత్తుల ఎగుమతిపై పన్నులను తొలగించాలని, బ్రిటన్ నుండి విస్కీ, కార్ల దిగుమతులను చౌకగా మార్చాలని ఈ వాణిజ్య ఒప్పందంలో పొందుపర్చారు. భారత్-యూకేల ఈ ఒప్పందంలో వస్తువులు, సేవలు, ఆవిష్కరణ, మేధో సంపత్తి హక్కులు తదితర అంశాలను ఇందులో ప్రతిపాదించారు. అంతకు ముందు యూకే పర్యటనపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఈ పర్యటన చాలా దోహదపడుతుందన్నారు. మన ప్రజలకు శ్రేయస్సు, వృద్ధి ఉద్యోగ సృష్టిని పెంచడంపై దృష్టి ఉంటుందని చెప్పారు. ప్రపంచ పురోగతికి బలమైన భారతదేశం-యూకే స్నేహం చాలా అవసరమని తెలిపారు. ఇక్కడి భారతీయ సమాజం నుంచి లభించిన హృదయపూర్వక స్వాగతం తనను కదిలించిందని వెల్లడించారు. భారతదేశ పురోగతి పట్ల వారి



అభిమానం మక్కువ నిజంగా నా హృదయాన్ని తాకిందని ప్రధాని ట్వీట్ చేశారు. భారత్-బ్రిటన్ సంబంధాల్లో గురువారం చరిత్రాత్మక రోజు అని ప్రకటించారు భారత ప్రధాని నరేంద్ర మోదీ. చాలా ఏళ్ల కృషి తర్వాత భారత్-బ్రిటన్ మధ్య సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందంపై సంతకాలు జరగడం సంతోషకరమన్నారు. సైబర్ సెక్యూరిటీ అంశాల్లో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతామని మోదీ చెప్పారు. బ్రిటన్, భారత్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని కూడా మోదీ తెలిపారు. భారత్‌లో త్వరలో ఆరు బ్రిటన్ వర్సిటీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తున్నాయని ప్రధాని మోదీ చెప్పారు. ఇరుదేశాల సేవల రంగం.. ఆర్థిక, సాంకేతిక రంగాలకు ఊతమిస్తుందని మోదీ అన్నారు. ఈ ఒప్పందం ద్వారా సులభతర వాణిజ్య విధానానికి మరింత ఊతం వచ్చిందని వ్యాఖ్యానించారు. ‘ఇరుదేశాల మధ్య ఉపాధి కల్పన అవకాశాలు విస్తృతం అవుతాయి. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం’ అని మోదీ తెలిపారు.

## దూసుకొచ్చిన పాక్ డ్రోన్లు



**అమృత్‌సర్:** నార్కో-టెర్రర్ నెట్‌వర్క్‌లను పెంచిపోషిస్తున్న పాకిస్తాన్‌కు భారత భద్రతా బలగాలు షాకిచ్చాయి. పంజాబ్ సరిహద్దుల్లో వరుస ఆపరేషన్లు చేపట్టిన బీఎస్ఎఫ్ పాక్ నుంచి భారత్ వైపు వచ్చిన ఆరు డ్రోన్లను కూల్చేసింది. ఈ ఆపరేషన్‌లో మొత్తం ఆరు డ్రోన్లను అదుపులోకి తీసుకున్నారు. వాటిల్లో మూడు డ్రోన్లు ఏరియల్ ఫొటోగ్రఫీ,వీడియోల్ని తీసేందుకు ఉపయోగించే డీజీఐ మావిక్ డ్రోన్‌లు కాగా.. మరో మూడు డ్రోన్లలో మూడు పిస్టల్స్,వాటిల్లో బుల్లెట్లను నింపేందుకు వినియోగించే మ్యాగిజైన్‌ను, 1.1 కేజీ హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు బీఎస్ఎఫ్ విభాగం అధికారికంగా ప్రకటించింది. అమృత్‌సర్ జిల్లాలోని మోధే గ్రామం వద్ద రాత్రి సమయంలో ఐదు డ్రోన్లను బీఎస్ఎఫ్ జవాన్లు టెక్నాలజీ సాయంతో వాటిని కూల్చేశారు. అక్కడ మూడు తుపాకులు, మూడు మ్యాగజైన్లు,హెరాయిన్ ఉన్న నాలుగు ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. టర్న్ టారన్ జిల్లాలోని డాల్ గ్రామం వద్ద పిస్టల్ భాగాలు, మ్యాగజైన్‌ను గుర్తించారు. అటారి గ్రామం వద్ద మరో డ్రోన్‌ను అడ్డుకుని రెండు మ్యాగజైన్లు స్వాధీనం చేసుకున్నారు. భారత భద్రతా బలగాలు చేపట్టిన ఈ ఆపరేషన్లు పాకిస్తాన్ ప్రేరిత నార్కో-టెర్రర్ నెట్‌వర్క్‌లపై గట్టి దెబ్బగా భావిస్తున్నారు. బీఎస్ఫ్, పంజాబ్ పోలీసుల సమన్వయంతో ఈ ఆపరేషన్లు జరిగాయి.కాగా, ఇలాంటి ఘటనలు సరిహద్దు భద్రతను మరింత కఠినంగా చేయాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి.

## ఛత్తీస్‌గఢ్‌లో 51 మంది మావోయిస్టుల లొంగుబాటు!



**చర్ల:** ఛత్తీస్‌గఢ్‌లో పెద్దఎత్తున మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. నారాయణపూర్, సుక్మా, బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో కలిపి మొత్తం 51 మంది ఆయుధాలు వీడారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరం చేయడం, ప్రభుత్వ పునరావాస విధానం అమలుతో నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. 2024 నుంచి ఇప్పటివరకు బీజాపూర్ జిల్లాలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 185 మంది మావోయిస్టులు హతమయ్యారని, 803 మంది అరెస్టు కాగా.. 431 మంది లొంగిపోయారన్నారు.

బీజాపూర్ జిల్లాలో బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ఎదుట 25 మంది లొంగిపోయారు. వీరిపై రూ.1.15 కోట్ల మేర రివార్డు ఉన్నట్టు ఐజీ వెల్లడించారు. ప్రోత్సాహకంగా వారికి రూ.50 వేల చొప్పున చెక్కులు అందజేశారు.

కాంకేర్ జిల్లా ఎస్పీ కల్యాణ్ ఎలిసెల ఎదుట 13 మంది లొంగిపోయారు. వీరిలో మిలటరీ కంపెనీ కమాండర్ మంగులు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. వీరిపై రూ.62 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు.

సుక్మా ఎస్పీ కిరణ్ జవాన్ ఎదుట ఐదుగురు లొంగిపోయారు. వీరిపై రూ.6 లక్షల రివార్డు ఉంది. వారిలో కొంతమంది గతంలో పలు విధ్వంసకర ఘటనల్లో పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు.

నారాయణపూర్ ఎస్పీ రాబిన్‌సన్ గుడియా ఎదుట నలుగురు మహిళా మావోయిస్టులు సహా ఎనిమిది మంది లొంగిపోయారు. వీరిలో కమాండర్ కమలేశ్ ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. వీరందరిపై రూ.33 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు.

## లోయలో పడిన బస్సు.. ఐదుగురు మృతి



**మండీ:** హిమాచల్‌లోని మండీలో ఘోర దుర్ఘటన చోటుచేసుకుంది. హిమాచల్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (హెచ్‌ఆర్‌టీసీ)కు చెందిన బస్సు లోయలో పడి, ఐదుగురు మృతిచెందగా, 20 మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రులంతా ప్రస్తుతం సర్కాఘాట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నదని తెలుస్తోంది. ఈ దుర్ఘటన హిమాచల్‌లోని మండీకి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న సర్కాఘాట్ సబ్-డివిజన్‌లోని మాసెరాన్ సమీపంలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై హిమాచల్ ముఖ్యమంత్రి సుఖ్‌విందర్ సింగ్ సుఖు విచారం వ్యక్తం చేశారు. హెచ్‌ఆర్‌టీసీ బస్సు లోయలో పడిపోవడం హృదయ విదారకమైనదని ఆయన పేర్కొన్నారు. బాధితులకు వెంటనే వైద్యసాయం అందించాలని తాను అధికారులను ఆదేశించానని ఆయన తెలిపారు. ‘ఈ దుఃఖ సమయంలో, మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను’ అని సుఖ్‌విందర్ సింగ్ సుఖు‘ఎక్స్’ పోస్టులో తెలిపారు. పోలీసులు, స్థానిక అధికార యంత్రాంగం రిలీఫ్ ఆపరేషన్లలో చురుకుగా పాల్గొంది.

## ఏమిటీ థాయ్-కంబోడియా వివాదం: ఆగ్నేయాసియాలో యుద్ధ మేఘాలు ఎందుకంటే..?

**ఇంటర్నెట్‌డెస్క్:** సరిహద్దు గొడవలు, ఆలయాలు, మందుపాతరల ఘర్షణలు కలిసి ఇప్పుడు ఆసియాలో రెండు దేశాలను యుద్ధం ముందు నిలిపాయి. థాయ్‌ల్యాండ్-కంబోడియాలు యుద్ధం అంచుకు రావడం గమనార్హం. అసలు ఈ సరిహద్దు వివాదంతోనే థాయ్ ప్రధాని ఏకంగా పదవిని కోల్పోయారు. ఇరు దేశాల మధ్య 508 మైళ్ల సరిహద్దు ఉంది. దీనిలో అత్యధిక భాగాన్ని ఫ్రాన్స్ పాలన కింద ఉన్నప్పుడే గుర్తించారు. ఇరు దేశాలు శాంతియుతంగా కలిసి ఉంటున్నప్పటికీ.. సరిహద్దులు మాత్రం తరచూ ఘర్షణలతో రగులుతున్నాయి. ముఖ్యంగా ప్రముఖ ఆలయాలు ఉన్న ప్రీహ్ విహార్, ట మోన్ థోమ్, ట మ్యూన్ థోమ్ ఉన్న పర్వతాలు, అరణ్యాలు కలగలిసిన ప్రాంతాల కోసం ఈ పోరాటం జరుగుతోంది. వీటిల్లో 9వ శతాబ్దానికి చెందిన ప్రీహ్ విహార్ కీలకమైంది. దీనిని ఖెమర్ పాలకులు నిర్మించారు. డాంగ్రెక్ పర్వతాల శిఖరం థాయ్‌ల్యాండ్‌కు అత్యంత సమీపంలో ఉంటుంది. ఈ ఆలయం కంబోడియాకు చెందుతుందని 1962లో అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దానిని థాయ్‌ల్యాండ్ అంగీకరించింది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

# దేశానికి దిక్సూచిలా కులగణన సర్వే

-మొదటిపేజీ తరువాయి

త్యాగాలు చేసిందని వివరించారు. గురువారం న్యూఢిల్లీలో కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ మోడల్ అంటే ఏమిటో తెలిపేందుకే ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్నట్లు తెలిపారు.

భారత్ జోడో యాత్రలో కుల గణనపై రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే కుల గణన సర్వే చేశామన్నారు. దేశానికి ఒక దశ దిశను చూపించేలా ఈ కుల గణన సర్వే చేపట్టామని ఆయన వివరించారు. దాదాపు వందేళ్ల తర్వాత కుల గణన ప్రక్రియ నిర్వహించామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒత్తిడితోనే దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం దిగి వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**తెలంగాణలో కుల గణన ఓ చరిత్ర: డిప్యూటీ సీఎం మల్లు**

తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కుల గణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాహుల్ హామీ మేరకు రాష్ట్రంలో కుల గణన




చేపట్టామని వివరించారు. అందుకు తగ్గట్లుగా ఎవరి జనాభా ఎంత అనేది తేల్చామన్నారు. తెలంగాణలో కుల గణన ఓ చరిత్ర అని ఆయన అభివర్ణించారు. కుల గణనతో దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. దాదాపు 2 లక్షల మంది సిబ్బందితో 50 రోజుల్లో ఈ సర్వే నిర్వహించామని వివరించారు. తెలంగాణ మొత్తాన్ని బ్లాక్‌లుగా విభజించి సర్వే నిర్వహించామని చెప్పారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా కుల గణన సర్వే చేపట్టామని తెలిపారు. 150 ఇళ్లకు ఒక్కో ఎన్యుమరేటర్‌ను నియమించి ఈ సర్వే చేపట్టామని పేర్కొన్నారు. విస్తృత సంప్రదింపులతో కుల గణన సర్వే సాకారం చేశామన్నారు. కుల గణన సర్వేను తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిందని చెప్పారు. అసెంబ్లీ అనుమతితో రిపోర్ట్‌పై నిపుణుల కమిటీ సైతం వేశామని చెప్పారు. నిపుణుల కమిటీ కొన్ని కీలక సూచనలు చేసిందన్నారు. ఈ కమిటీ సూచనలపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.

**సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడమే ఎజెండాగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. అందులోభాగంగా బీసీ కులగణన, బీసీ రిజర్వేషన్ బిల్లు అంశాలపై కాంగ్రెస్ ఎంపీలకు సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్నారు. న్యూఢిల్లీలోకి కొత్త ఏఐసీసీ కార్యాలయం ఇందిరా భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉభయ సభల సభ్యులు హాజరయ్యారు.

తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి వివరిస్తున్నారు. అయితే ఈ 42 శాతం రిజర్వేషన్లకు మోదీ ప్రభుత్వం ఆమోదం తెలిపే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అలాగే ఈ పార్లమెంట్ సమావేశాలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపేలా ఉభయ సభల్లో కాంగ్రెస్ ఎంపీలు ఒత్తిడి చేయనున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ అగ్రనేతలతోపాటు కాంగ్రెస్ ఎంపీలంతా దాదాపుగా హాజరయ్యారు. ఇక ఈ రోజు ఉదయం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతోపాటు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఈ కుల గణనసర్వే వివరాలను సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించిన సంగతి తెలిసిందే.

# ఫిన్‌టెక్, స్మార్ట్ మొబిలిటీ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ

**హైదరాబాద్:** తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న 'ఇన్వెస్టోపియా గ్లోబల్' అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన ప్రారంభించి ప్రసంగించారు. భౌగోళికంగా చిన్నదైనా.. ఆశయాలు, ఆచరణలో తెలంగాణ చాలా పెద్దదని అన్నారు. "2024 - 25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది. రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్-జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ - 2 వంటి ప్రాజెక్టులు పారిశ్రామికాభివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్



సిటీ.. ఫిన్‌టెక్, క్లైమేట్-టెక్, స్మార్ట్ మొబిలిటీ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు, ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. ఏడాదన్నర వ్యవధిలో కొత్తగా 3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు పెరిగాయి. ఇందులో ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయి. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టాయి. మరింత మంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. యూఏఈ మాదిరిగానే తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయి" అని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

# నాగం.. రాజకీయ సన్యాసం

**మహబూబ్ నగర్ :** నాగర్ కర్నూల్ జిల్లాలో సీనియర్ మోస్ట్ నాయకుడు నాగం జనార్ధనరెడ్డి. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీలో ఉన్నప్పుడు సీఎం పోస్టు మినహా అన్ని పదవులు అనుభవించిన దిగ్గజం. అలాంటాయన రాజకీయ ప్రస్థానానికి ఫుల్ స్టాప్ పెట్టడానికి డిసైడ్ అయ్యారంట. ఒకప్పుడు తిరుగులేని నాయకుడిగా వెలుగొందిన ఆయన.. తర్వాత పరిణామాలతో తీసుకున్న ఒక్క నిర్ణయంతో అధ:పాతళానికి వెళిపోయారు. నాటి నుండి ఎన్ని ప్రయత్నాలు చేసినా నాగంకు రాజకీయంగా ఏదీ కలిసి రాలేదు. ఇప్పుడు వైరాగ్యంతో రాజకీయాలకు రిటర్మెంట్ ప్రకటించాలని చూస్తున్నారంట.. తన స్థానంలో వారసుడ్ని తీసుకొచ్చేందుకు పొలిటికల్ కోచింగ్ మొదలుపెట్టారంట.. ఇంతకీ నాగం వారసుడు ఎవరు? నాగర్‌కర్నూల్ పేరు చెప్తే గుర్తుకొచ్చే నాగం జనార్ధన్‌రెడ్డి. నాగర్ కర్నూల్ నియోజకవర్గం అంటే నాగం అంటే.. నాగర్ కర్నూల్ అంటే నాగం అన్న రీతిలో, తెలుగుదేశం పార్టీ హయాంలో ఒక వెలుగు వెలిగారు నాగం జనార్ధనరెడ్డి. అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో నెంబరు టూగా ఉమ్మడి రాష్ట్రంలో గట్టిగానే చక్రం తిప్పారు ఆ సీనియర్ నాయకుడు. సుదీర్ఘకాలం పాటు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా పనిచేసి చరిత్ర ఆయన సొంతం. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఏడు సార్లు నాగం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడుమంత్రిగా పనిచేసిన నాగం జనార్ధన్ రెడ్డి నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో పట్టు సాదించారు. చంద్రబాబుతో విభేదించి టీడీపీకి రాజీనామా. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా క్యాంపస్లో తనపై దాడి తర్వాత తెలంగాణా కోసం టిడిపి అధినేతతో విభేదించి పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తన రాజీనామా ఆమోదింప చేసుకోవడం కోసం అసెంబ్లీలో అప్పట్లో ఆయన చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. ఆ క్రమంలో తెలంగాణా నగారా స్థాపించి తెలంగాణా కోసం బలిదానాలు వద్దు కొట్లాడి తెచ్చుకుందామంటూ భరోసా యాత్ర నిర్వహించారు. తిరిగి నాగర్ కర్నూల్ ఉప ఎన్నికల్లో స్వతంత్రుడిగా పోటీ చేసి గెలుపొందారు. తర్వాత తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం బీజేపీలో చేరారు. బీజేపీ ఆయనకు సముచిత ప్రాధాన్యత కల్పించింది. నాగంతో పాటు కుమారుడికి టికెట్ ఇచ్చిన బీజేపీ. నాగం జనార్ధనరెడ్డికి



2014 ఎన్నికల్లో మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్ కేటాయించిన బీజేపీ ఆయన కుమారుడు నాగం శశిధర్‌రెడ్డికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించింది. అయితే ఆ ఎన్నికల్లో తండ్రి కొడుకులు ఇద్దరు పరాజయం పాలవ్వడంతో రాజకీయంగా ఆయన పతనం ప్రారంభమైందన్న అభిప్రాయం ఉంది. అయితే తర్వాత బీజేపీలో ఇమడలేక 2018 ఎన్నికల నాటికి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగం జనార్దన్‌రెడ్డి 2022 డిసెంబరు 10న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా నియమితురాలయ్యారు. నాగం జనార్ధన్ రెడ్డి 2023 ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ టికెట్ ఆశించగా, కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ నిరాకరించడంతో ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి అక్టోబరు 31న తెలంగాణ భవన్‌లో కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తన స్థానంలో కుమారుడ్ని తీసుకురావడానికి నాగం సన్నాహాలు. వరుసగా తగులుతున్న ఎదురుదెబ్బలతో నాగం జనార్ధనరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పి తన కుమారుడిని తన ప్లేస్‌లోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారంట.. నాగం వారసుడు శశిధర్‌రెడ్డి ఇప్పటికే ఎమ్మెల్యేగా ఒకసారి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. దాంతో డైరెక్ట్ ఎమ్మెల్యేగా కాకుండా లోకల్ లెవెల్ లో కుమారుడు పట్టు సాధిస్తే ఎమ్మెల్యేగా గెలవడం సునాయాసంగా అయితుందని నాగం భావిస్తున్నారంట. ఈసారి జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా నాగం శశిధర్ రెడ్డిని రంగాల్లోకి దింపేందుకు గ్రౌండ్ లెవెల్ లో సెట్ చేస్తున్నారట నాగం.. కౌన్సిలర్ గా గెలుపొందితే మున్సిపల్ చైర్మన్‌గా తన కుమారుని కూర్చోబెట్టడం ఈజీ అవుతుందని లెక్కలు వేసుకుంటున్నారంట.. నాగర్ కర్నూల్ మున్సిపల్ పీఠం చేజిక్కించుకోవడానికే ఈసారి గులాబీ పార్టీ తరఫున మున్సిపల్ ఎలక్షన్స్ భారం అంతా నాగం జనార్ధన్ రెడ్డే చూసుకుంటున్నారంట. మర్రి జనార్ధన్‌రెడ్డితో అండర్ స్టాండింగ్‌కు వచ్చిన నాగం. గత అసెంబ్లీ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పోటీ చేశారు.. ఆయన స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు.. అనంతరం నియోజకవర్గంలో పర్యటనలు, పార్టీ కార్యక్రమాలకు ఆయన దూరంగా ఉంటున్నారు.. వచ్చే ఎమ్మెల్యే ఎన్నికల వరకు తన వ్యాపారాలపై దృష్టి పెట్టాలని ఫిక్స్ అయ్యారంట.. ఆ క్రమంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున అభ్యర్థులను దింపేందుకు నాగం ,మర్రి ఇద్దరు ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చారంటున్నారు. నాగర్ కర్నూల్ లో ఉన్న 24 వార్డులో సగం టికెట్ల మర్రి జనార్ధన్ రెడ్డి అనుచరులకు , సగం నాగం జనార్ధన్ రెడ్డి అనుచరులకు ఇచ్చేలా అగ్రిమెంట్ కుదుర్చుకున్నారం

## రాష్ట్రంలో భారీ వర్షాలు.. అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని చెప్పారు.

**గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు**

ముఖ్యంగా భారీ వర్షాల ప్రభావం ములుగుజిల్లా, మహబూబాబాద్ జిల్లాలపై కనిపిస్తోంది. ములుగు జిల్లాలోని ఒక్క వెంకటాపురం మండలంలోనే ఏకంగా 30 గంటల్లో 40 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.వెంకటాపురం, యాకన్నగూడెం వద్ద వాగు ఉధృతికి తాత్కాలికంగా రాళ్ల వాగుపై ఏర్పాటు చేసుకున్న రోడ్డు కొట్టుకుపోవడంతో భద్రాచలం , ములుగు జిల్లాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. తప్పని సరి పరిస్దితి?లో భద్రాచలం వెళ్లాల్సిన వారిని ఏటూరు నాగారం, మణుగూరు మీదుగా భద్రాచలం పంపుతున్నారు. ఇదిలా ఉంటే భారీ వర్షాల ప్రభావంతో వెంకటాపురం, మల్లాపురం గ్రామాల మధ్య ఉన్న వంతెన పూర్తిగా మునిగిపోవడంతో మల్లాపురం, రాచపల్లి, కర్రివాగు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. ఇదిలా ఉంటే మహబూబాబాద్ జిల్లాలో మున్నేరు వాగు, పాకాల వాగులు ఉప్పొంగుతున్నాయి. కొత్తగూడెం మండలంలోని గాదేవాగు, గుంజేడుతోపు, గూర్కాపల్లి వాగు , కొత్తపల్లి వాగులు ఉప్పొంగుతున్నాయి. దీంతో ఆదిలక్ష్మీపురం,తిమ్మాపురం ,ముంద్రాయి గూడెం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గార్ల రాంపూర్ వద్ద మున్నేరు వాగు రోడ్లను ముంచెత్తి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాంపురం, గ్రాండాతి మదుగు, మధ్యవంచ, కొత్త తాండా గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి. తెలంగాణవ్యాప్తంగా దంచికొడుతున్న వార్షాల ప్రభావం ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, పాతవరంగల్, నిజామాబాద్, నల్గొండ జిల్లాలను అతలాకుతలం చేస్తోంది. భారీ వర్షాల ప్రభావంతో ములుగు జిల్లా మంగపేటలో 30 ఇళ్లు మునిగిపోయాయి. మంగపేట, ఏటూరినాగరం, గోవిందరావుపేట మండలాల్లో 20 సెంటిమీటర్లకు తక్కువ కాకుండా వర్షపాతం నమోదవుతోంది. మంగపేట మండలోని మల్లూరు అత్తచెరువుకు గండిపడటంతో చెరువు పరిసర ప్రాంతాల్లో 40కిపైగా ఇళ్లు మునిగిపోయాయి. మహబూబాబాద్ జిల్లాలోని మానేరువాగు ఉప్పొంగడంతో ఏకంగా 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ గ్రామాల నుంచి ప్రతీ నిత్యం 6వేల మందికిపైగా మానేరు వాగు మీదుగా ప్రయాణం చేస్తుంటారు. ఇప్పుడు ఇళ్లు దాటి బయటకు రాలేని పరిస్దితి ఈ గ్రామాల్లో నెలకొంది. ఇదిలా ఉంటే తెలంగాణలో ఇతర జిల్లాల పరిస్థితి కూడా దారుణంగా మారింది. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రోడ్లు చెరువులను తరలిపిస్తున్నాయి. అత్యవసర సమయంలో కూడా అంబులెన్స్‌లు రోడ్లపై నడిపే పరిస్దితిలేదు. నగరంలోని రోడ్లపై నడవాలంటే మునిగేపోయేంతలా ఉంది. రోడ్ల ప్రక్కన ఉన్న ఇళ్లలోని సామాన్లు వరదలో కొట్టుకుపోయాయి.వర్షాలు మరో మూడు రోజులు కొనసాగుతుండటంతో ఉత్తర ఈశాన్య జిల్లాలో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు.ఆయా జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు ముంపు ప్రాంతాలలో పర్యటించి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ములుగు జిల్లాలో పర్యటించిన మంత్రి సీతక్క, వాగులు పొంగుతున్న ప్రాంతాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. భారీ వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాలలో మంత్రులు పర్యటించి పరిస్దితి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఇదిలా ఉంటే గూడురులోని భీమునిపాదం, భయ్యారంలోని జలధార జలపాతం వద్ద పర్యాటకులను ఆకట్టుకునేలా జలపాతం ఉప్పొంగడంతో సందడి వాతావరం నెలకొంది.

## మాజీ మంత్రి మల్లారెడ్డికి బిగ్ షాక్.. పోలీసుల నోటీసులు

**మేడ్చల్:** కొంపల్లిలో మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి కుమారుడు సీహెచ్ భద్రారెడ్డి రాజభవనంపై ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ అధికారులు ఇవాళ (గురువారం, జులై24) సోదాలు నిర్వహించినట్లు వదంతులు గుప్పుమన్నాయి. మల్లారెడ్డి హాస్పిటల్స్, సూరారంలోని మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో ఆర్థిక లావాదేవీలను పరిశీలించినట్లు ప్రచారం జరిగింది. అనుమానాస్పదంగా భారీ స్థాయిలో నగదు లావాదేవీలు జరగడంతో ఐటీ అధికారులు సోదాలు చేశారనే పుకార్లు వచ్చాయి. ఈ మేరకు మల్లారెడ్డి హాస్పిటల్ చైర్మన్ భద్రారెడ్డి నివాసంలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించిట్లు జోరుగా ప్రచారం జరిగింది. ఆన్‌లైన్, నగదు రూపంలో ఇటీవల ఆర్థిక లావాదేవీలకు సంబంధించి భద్రారెడ్డి, కుటుంబ సభ్యులను ఐటీ అధికారులు ప్రశ్నించారని వదంతులు వచ్చాయి. ఈ సోదాల్లో ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని, వారిని ఇంట్లోనే ఉండాలని సూచించినట్లు పుకార్లు వ్యాపించాయి. కాగా గతంలోనూ ఐటీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు మల్లారెడ్డి కుటుంబానికి సంబంధించిన ఆస్తులపై సోదాలు నిర్వహించి లెక్కల్లో చూపని నగదును స్వాధీనం చేసుకున్నారని వదంతులు వ్యాపించాయి. ముఖ్యంగా రెండ్రోజుల క్రితం భద్రారెడ్డి భార్య ప్రీతిరెడ్డి.. హైదరాబాద్‌లో బీజేపీ నాయకులను కలిశారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఆమె సహచరులు, బీజేపీ నాయకులు చిత్రీకరించిన బ్యానర్లను కూడా ఏర్పాటు చేశారు. బీజేపీ నేతలని ప్రీతిరెడ్డి కలిసిన క్రమంలో ఐటీ సోదాలు అని వదంతులు వ్యాపించడం చర్చనీయాంశంగా మారింది. మల్లారెడ్డి సంస్థలపై ఐటీ సోదాల జరిగాయని ప్రచారం జరగడంపై ఆయన కోడలు ప్రీతిరెడ్డి క్లారిటీ ఇచ్చారు. కాళోజీ యూనివర్సిటీ ఇచ్చిన ఫిర్యాదుతో వరంగల్ పోలీసులు ఇక్కడకి వచ్చారని ప్రీతిరెడ్డి తెలిపారు.

మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి ఏమన్నారంటే..

మల్లారెడ్డి సంస్థలపై ఐటీ సోదాలు జరిగాయని ప్రచారం జరగడంపై మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి స్పందించారు. ఐటీ అధికారులు తమ ఇళ్లపై సోదాలు చేస్తున్నారనే విషయంలో వాస్తవం లేదని చెప్పుకొచ్చారు. 2022లో పీజీ సీట్ల విషయంలో కాళోజీ యూనివర్సిటీ ఇచ్చిన ఫిర్యాదుతో వరంగల్ పోలీసులు ఇక్కడికి వచ్చారని తెలిపారు. పోలీసుల దర్యాప్తులో భాగంగా నోటీసులు అందజేశారని తెలిపారు. ఉదయం 6 గంటలకు అధికారులు రావడంతో ఐటీ అధికారులుగా కొందరు ప్రచారం చేస్తున్నారని ఇందులో వాస్తవం లేదని మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి పేర్కొన్నారు.

## పెన్షన్‌ల పంపిణీలో కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి: మంత్రి సీతక్క

-మొదటిపేజీ తరువాయి

సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ రివ్యూకి సెర్ప్ సీఈవో దివ్యా, దేవరాజన్, డైరెక్టర్ గోపీ, జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. పేదరిక నిర్మూలన కోసం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా క్యాంటీన్‌లు ఇస్తున్నామని వెల్లడించారు. ప్రమాద బీమా ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు మంత్రి సీతక్క. 15 సంవత్సరాల వయస్సు నుంచే మహిళా సంఘాల్లో సభ్యులుగా అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం బాగుపడుతుందని ఉద్ఘాటించారు. ఆర్టీసీలో 200 కోట్ల మహిళా ప్రయాణాలు జరిగాయంటే.. మహిళలకు ఫ్రీ బస్సు బాగా ఉపయోగపడుతోందని స్పష్టం చేశారు. మహిళలు ఫ్రీ బస్సు ఎక్కడమే కాదని.. మహిళలను బస్సు ఓనర్లను చేసింది తమ ప్రభుత్వమేనని ఉద్ఘాటించారు. పేదరికం తగ్గించకపోతే సమాజంలో అంతరాలు పెరుగుతాయని చెప్పుకొచ్చారు మంత్రి సీతక్క. నిజమైన లబ్ధిదారులకు పింఛన్లు చేరే విధంగా అధికారులు కఠిన నిబంధనలు అమలు చేయాలని సూచించారు. అనర్హులు పెన్షన్ తీసుకుంటే పేదవారికి అన్యాయం చేసినట్లు అవుతుందని తెలిపారు. సాంకేతిక కారణాలతో పింఛన్లు ఆలస్యం అయితే ముందే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఫేషియల్ రికగ్నైజేషన్ ద్వారా అర్హులకే పింఛన్లు అందుతోందని స్పష్టం చేశారు. ప్రతీ నెల రూ.1000 కోట్ల పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. పిల్లలు వదిలేసిన తల్లిదండ్రులకు ప్రభుత్వం ఇచ్చే పెన్షనే చేయూత అని.. అదే వారి ధైర్యమని ఉద్ఘాటించారు. ఈ క్రెడిట్ అంతా ఐఏఎస్ దివ్యాకే దక్కుతుందని... అలాగే ప్రతీ అధికారి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. అధికారులూ పెన్షనర్ల కష్ట సుఖాలు తెలుసుకోవాలని..మానవ సేవే మాధవ సేవ అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

# గత ఏడాది పరీక్షలు- ఫలితాలు శూన్యం

**తొలి అడుగు సిద్దిపేట జిల్లా న్యూస్**




మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్లక్ష్య వైఖరిని వీడాలి. లి %ణూా% రాష్ట్ర కార్యదర్శి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కుంభాల రమేష్ డిమాండ్ వైద్య ఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయిలో మెరుగైన సేవలు అందించాలంటే నర్సులు ల్యాబ్ టెక్నీషియన్లు ఫార్మసిస్టులు %ూచీవీ% ల సేవలు ఎంతో కీలకం ఈ మేరకు వివిధ విభాగాలలో 6269 పోస్టులను శాశ్వత ప్రాతిపాదికన భర్తీ గత ఏడాది వైద్య ఆరోగ్యశాఖ నోటిఫికేషన్ వెలువరించింది ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి ఎస్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కుంభాల రమేష్ మాట్లాడుతూ గత ఏడాది క్రితం వైద్య ఆరోగ్య శాఖ నుండి నోటిఫికేషన్ వెలువరించిన తర్వాత అందుకు సంబంధించిన అభ్యర్థుల పరీక్షలు పూర్తయిన వెంటనే మూడు నాలుగు నెలల్లో భర్తీ చేస్తామని ప్రకటించారు కానీ ఇప్పటివరకు కూడా ఫలితాలు రాకపోవడంతో అభ్యర్థులు ఎదురు చూడడం తప్ప లేదన్నారు. ఇంతవరకు నిరుద్యోగులు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నా చేసేవారు కానీ ఇప్పటి పరిస్థితి చూస్తుంటే ఉద్యోగాల కోసం రాసినటువంటి పరీక్షలకు ఫలితాలను విడుదల చేయాలని ధర్నా చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు

1284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు గత ఏడాది నవంబర్ తేదీన పరీక్ష జరుగగా 23,323 మంది హాజరయ్యారు.

అలాగే 2322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు 40,423 మంది అభ్యర్థులు నవంబర్ 17వ తేదీన పరీక్ష రాశారు. 732 ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 పోస్టుల కోసం నవంబర్ 30వ తారీఖున 24,578 అభ్యర్థులు అలాగే డిసెంబర్ 29వ తేదీన 1931 ఏఎన్ఎం పోస్టులకు 20వేల 600 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైనారు. మొత్తంగా చూసుకుంటే లక్ష మందికి పైగా అభ్యర్థులు వైద్య శాఖలో పరీక్షలను రాశారు మరి సంవత్సరకాలం పూర్తి కావచ్చిన కూడా ఇంతవరకు ఫలితాలను ఎందుకు ప్రకటించలేకపోతున్నారని%వీూ=దీ% బోర్డు సెక్రటరీ గారితో మాట్లాడి వివరణ కోరి ప్రశ్నించామని అన్నారు . వెంటనే అభ్యర్థుల అందరికీ ప్రొవిజినల్ మెరిట్ లిస్టులను విడుదల చేసి సెలక్షన్ ప్రాసెస్ పూర్తి చేయాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో %ణూా% జిల్లా నాయకులు ప్రసాద్. కనకయ్య సతీష్ బాబా మొకరముద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## కన్నీబోయిన గూడెం గ్రామం లో క్లస్టర్ ఇన్చార్జిల ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం



**జనగామ,జులై 24 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక**

ఈరోజు జనగామ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం కన్నబోయిన గూడెం గ్రామం నర్మేట మండల ఇంచార్జ్ లు బాల్దే సిద్ధి లింగం, సురేష్ క్లస్టర్ ఇన్చార్జిలు జుకంటి శ్రీశైలం, నిల యాదగిరి దండు ఉపేందర్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం క్లస్టర్ ఇన్చార్జిలు గ్రామ మాజీ సర్పంచ్ క%శీ%తి రాజు, ఎస్ సి సెల్ అధ్యక్షులు బిక్షపతి మరియు గ్రామ నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా సిద్ధంగా ఉండాలని మాట్లాడుతూ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు అనంతరం మండల గ్రామ కార్యకర్తలు నాయకులు ఈ సమావేశంలో పాల్గొని వారి అభిప్రాయాలను అక్కడున్న సమస్యలను తెలియజేశారు. గ్రామ మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సంపత్, బిఆర్ఎస్ గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రమాదేవి ఇంట్లో వికసించిన బ్రహ్మ కమలం పువ్వు

**జనగామ,జులై 24 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక**



జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీ లోని రామగిరి.శ్రీనివాసులు రమాదేవి దంపతుల ఇంటి తోటలో వికసించిన బ్రహ్మ కమలం పువ్వు.. ఇది తెలిసిన చుట్టుపక్కల వారు గుంపులు గుంపులుగా వచ్చి దర్శనం చేసుకొని వెళ్తున్నారు. హిమాలయాల్లో మాత్రమే కనిపించే ఈ పుష్పం, అదృష్టం కొద్ది మా ప్రాంతంలో పూసింది అని, దండంపెట్టుకోని వెళ్తున్నారు కొంతమంది బ్రహ్మ కమలాన్ని లక్ష్మీదేవి మరియు సరస్వతీ దేవికి నివాసంగా భావిస్తారు. బ్రహ్మ కమలం మొక్కను ఇంట్లో పెంచడం కూడా అదృష్టంగా భావిస్తారు. ఈ పువ్వుని దర్శించుకోవడం కూడా శుభప్రదంగా భావిస్తారు. హిందూ పురాణాల ప్రకారం, ఈ పువ్వు సృష్టికర్త బ్రహ్మ దేవునితో సంబంధం కలిగి ఉంది. బ్రహ్మ దేవుడు ఈ పువ్వుపై ధ్యానం చేశాడని నమ్ముతారు. ఈ ది రాత్రి మాత్రమే పూసే పువ్వు ఈ రోజు పూసిన 8 బ్రహ్మ కమలం పువ్వులను మాలగా అల్లి శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో స్వామివారికి వేయడం జరిగింది.

## ఘనంగా సిద్దిరాల సాయి తేజ ఘనంగా జన్మదిన వేడుకలు

**జనగామ,జులై 24 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక**



జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారులు వంగ భీమరాజు మాట్లాడుతూ ఈరోజు జనగామ అమ్మ ఫౌండేషన్ సాయి తేజ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఇప్పుడున్న చిన్నారులు యువత ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ భావి భారత పౌరులకు యువతకు పర్యావరణ పచ్చదనాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై చెట్లను మొక్కలను పెంచి పోషించే విధంగా పర్యావరణాన్ని రక్షించే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని అని కోరారు

ఈ కార్యక్రమంలో బర్డే ట్రీ ప్రతినిధులు కోయాడ రవి మోతే వెంకటయ్య పండుగ నరేష్ బొట్ల మురళీకృష్ణ సిద్దిరాల చందు మామిడాల శేషు తదితరులు పాల్గొన్నారు

## జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

**జనగామ,జులై 24 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక**



ఎతెలంగాణ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు బిఆర్ఎస్ శ్రేణులు... పట్టణ మరియు మండల నాయకులు కేకే కట్ చేసి సంబురాలు చేసుకున్నారు,

కార్యక్రమం లొ పట్టణ మాజీ మునిసిపల్ కౌన్సిలర్లు,ఛైర్మెన్లు, మాజీ ఎంపీటీసీ లు, మండల నాయకులు మహిళా నాయకురాళ్లు,వివిధ కుల సంఘాల, రైతు సంఘాల నాయకులు .పాల్గొన్నారు

## వసతులు మధ్యాహ్న భోజన సదుపాయం

**తొలి అడుగు న్యూస్ ధర్మారం,**



ధర్మారం మండలంలోని మల్లపూర్ గురుకుల పాఠశాలను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖమంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి మౌలిక వసతులు మధ్యాహ్న భోజన సదుపాయం వంటి తదితర అంశాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు,అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు ధర్మారం మండలంలోని మల్లపూర్ గురుకుల పాఠశాలను ఈ రోజు సందర్శించడం జరిగిందని,విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న వసతులు,మధ్యాహ్న భోజనం,టాయిలెట్లు వంటి తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు స్వయంగా విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగిందని,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని,బోజన నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని,పాఠశాలలో కొంత నీటి సమస్య ఉండటంతో ఒక బోర్ వేల్ కావాలని నా దృష్టికి ఉపాధ్యాయులు తీసుకురావడం జరిగిందని వెంటనే దాన్ని మంజూరు చేస్తున్నామని,వర్ష కాలం కాబట్టి విద్యార్థులకు సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున 15 రోజులకు ఒకసారి జిల్లా వైద్య బృందంతో కలసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గారికి సూచించడం జరిగిందని,డైనింగ్ హాల్ కూడా కొంత చిన్నగా ఉంది అని చెప్పడం జరుగుతుందని,అట్టి సమస్యను కూడా వీలైంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**జనగామ,జులై 24 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక**




కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కేకును కట్ చేసి తదుపరి జనగామ ఏరియా హాస్పిటల్ లో పాలు పండ్లు బ్రెడ్ పంపించడం జరిగింది

జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కేకును కట్ చేసి తదుపరి జనగామ ఏరియా హాస్పిటల్ లో పాలు పండ్లు బ్రెడ్ పంపించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు మార్కెట్ చైర్మన్లు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ పట్టణ కమిటీ సభ్యులు యూత్ కమిటీ సభ్యులు మైనార్టీ సభ్యులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగింది

## మణుగూరు నుండి ప్రారంభమైన సిపిఐ జిల్లా మహాసభల "అమరవీరుల స్మారక జ్యోతి" ప్రారంభ యాత్ర




**మణుగూరు, జులై 24 తొలిఅడుగు:**

మణుగూరు మండలంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభల సందర్భంగా మణుగూరు నుండి అమరవీరుల స్మారక జ్యోతి ప్రారంభ యాత్రను మణుగూరు సిపిఐ కార్యాలయం నుండి ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నాడు మధ్యాహ్నం జ్యోతి ప్రజ్వలన చేసి ర్యాలీగా మణుగూరు సిపిఐ కార్యాలయం నుండి అమరవీరులకు జోహార్లు అంటూ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని నినాదాలు చేస్తూ మణుగూరు నుండి అశ్వరావుపేట వరకు ర్యాలీగా బయలుదేరారు. ముందుగా అమరవీరుల స్మారకజ్యోతినీ సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి వెలిగించి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం (అఖిల భారత యువజన సమైక్య ) ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు హరీష్ కు అందజేశారు. అక్కడి నుండి యాత్ర ప్రారంభమై అశ్వాపురం,బంజర,పాల్వంచ మీదుగా అశ్వరావుపేట వరకు యాత్ర కొనసాగుతుంది. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి మాట్లాడుతూ ఈనెల అశ్వరావుపేట నియోజకవర్గం, అశ్వరావుపేటలో 26,27 తేదీల్లో నిర్వహించనున్నారని దీనికోసం మణుగూరు నుండి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్,సాయి,నాగేందర్, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీకుమారి, జిల్లా సమితి సభ్యుడు జంగం మోహన్ రావు, మండల పట్టణ కార్యదర్శి లు జక్కుల రాజబాబు, దుర్గాల సుధాకర్ ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల బిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్, సోందే కుటుంబరావు, మహిళా సమైక్య మండల కార్యదర్శి దుబ్బాక నిర్మల, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి సీతారాములు,ఆధర్ల రాములు, పులిగల రమేష్, నోముల రవి, బాడిస సతీష్, పాయం లక్ష్మయ్య, వజ్జా వెంకటేశ్వర్లు, బోసెట్టి సంపత్, కనితి సత్యనారాయణ, సుజాత సమ్మక్క ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రౌండ్ లో ఎగ్జిబిషన్

**జనగామ,జులై 24 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక**



ఈరోజు జనగామ జిల్లా కేంద్రంలో స్థానిక ఆర్%ం%బి గెస్ట్ హౌస్ పక్కన గ్రౌండ్ లో ఎగ్జిబిషన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి,మాజీ కౌన్సిలర్ బోట్ల శ్రీనివాస్,5,7,8,13వ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు గంగుల మల్లారెడ్డి,విజయ్ కుమార్ , కడారు ప్రవీణ్ కుమార్, మిద్దెపాక స్టాలిన్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్,5వ వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘు గౌడ్,రాజు,అరవింద్ ,రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నతం కావాలి

**జనగామ,జులై 24 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక**



తరిగొప్పుల మండలం రాబోయే స్థానిక సంస్థలు ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని తరిగొప్పుల మండలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్ పిలుపునిచ్చారు, సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు, గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అలాగే బిఆర్ఎస్ పార్టీ యొక్కసంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు,కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు,బిఆర్ఎస్ పార్టీ యొక్క ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికులు లాగా పనిచేయాలని అన్నారు,,

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

# రామాలయం స్థలం కబ్జా







**కబ్జా చేసి రెడ్డి స్వీట్ స్టాల్ పెట్టారు**
**దేవుడు భూమి 5 నారా సెంట్లుగా గుర్తించిన అధికారులు**
**వారం రోజుల్లో ఖాళీ చేయాలని రెడ్డి స్వీట్ కొట్టు యాజమాన్యానికి నోటీసులు జారీ చేసిన అధికారులు**

సీతానగరం మండలం. తొలి అడుగు

మండలంలో సీతానగరం స్థానిక సెంటర్లో రామాలయం స్థానాన్ని కబ్జా చేసి రెడ్డి స్వీట్స్ స్టాలు పెట్టినట్లు పంచాయతీ అధికారులు గుర్తించడం జరిగిందని సీతానగరం పంచాయతీ సెక్రెటరీ నాగరత్నం తొలి అడుగు పేపర్ వివరణ కోరగా వివరణ ఇచ్చారు. వివరాలు ప్రకారం గత కొన్ని రోజులుగా రామాలయం స్థలంలో గుడి కనబడకుండా భారీ స్థాయిలో రెడ్డి స్వీట్ స్టాల్ కొట్టు పెట్టడం జరిగింది. ఈ కొట్టు పెట్టిన గానుండి రామభక్తులు రామాలయం స్థలాన్ని కబ్జా చేసి పెట్టారనీ భక్తులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. అలాగే షాపు వేదిట ధర్నా కూడా చేయడం జరిగింది. అయినా షాపు యాజమాన్యం స్థానికుల నాయకుల బలంతో అక్కడనుండి షాపు తీయకుండా యధావిధిగా కొనసాగించడం జరుగుతుంది. రాముడి వారి గుడి ఎదురుగా పందిరి వేసే స్థలంలో కబ్జా చేసి భారీ స్థాయిలో స్వీట్ షాపు పెట్టడం జరిగింది. రామ భక్తులు ధర్నా చేయడంతో విషయం స్థానిక అధికారులు దృష్టికి వెళ్లడంతో స్థానిక ఎమ్మార్వో .ఎంపీడీవో ఆదేశాల మేరకు పంచాయతీ సెక్రెటరీ నాగరత్నం 19వ తారీఖున షాపు యాజమాన్యానికి వారం రోజుల్లో ఇక్కడ నుండి షాపు తీసేయాలని నోటీసులో జారీ చేయడం జరిగిందని రామాలయం స్థలం 5 నారా సెంట్లుగా గుర్తించడం జరిగిందని రామాలయం స్థలంలో షాపు కట్టడం సరికాదని వారం రోజుల్లో తీయకపోతే చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగిందని సెక్రెటరీ నాగరత్నం తొలి అడుగు పేపర్ కు తెలియజేశారు. హిందువులు పవిత్రంగా కొలిచే శ్రీ రాముడు స్థలం కబ్జా చేయడం పైన ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తక్షణమే తీసుకోవాలని హిందువులు కోరుతున్నారు. అధికారులు ఆదేశాల మేరకు వారం రోజుల్లో స్వీటు స్టాలు తీసేయాలి ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు నోటీసులు ఇచ్చి ఐదు రోజులు జరిగిందని మరో మూడు రోజుల్లో అక్కడనుండి రెడ్డి స్వీట్ స్టాల్ తీసేస్తారా రాముడు స్థలంలో కొనసాగిస్తారా అనేది తర్వాత భాగంలో పేపర్లో చూద్దాం

# ఈటల చేసిన అభివృద్ధి నీకేం తెలుసు కౌశిక్ రెడ్డి

తొలిఅడుగు ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం :

హుజూరాబాద్ కి ఈటల రాజేందర్ కి ఏం సంబంధంఅని కొంతమంది చర్చపెడుతున్నారు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో, కరీంనగర్ లో ఈ చర్చ జరుగుతుందని తెలిసి ఆవేదనతో పత్రిక ప్రకటన ద్వారా శివ నాగరాజు మాట్లాడుతూ కన్నతల్లి మాతృభూమి మారదు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన గడ్డ హుజురాబాద్. ఈ గడ్డకు 22 ఏళ్ళపాటు నాయకత్వం వహించిన నాయకుడు ఈటల రాజేందర్.7 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు అంటే వారితో పెనవేసుకున్న మా బంధం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రతి ఇంటితో ఆయనకు అనుబంధం ఉంది. అది రక్తసంబంధం కంటే గొప్పది. మావి ఆర్థిక సంబంధాలో అవసరాల బంధాలో కావు, ఆత్మబంధువులం.మాది విడదీయలేని బంధం. ఎవరో వచ్చి తెంచితే తెగదు. ఈటల తయారు చేసిన పోరాటాల వీరులం.. మానుకోటలో తూటాలకు ఎదురెల్లిన వాళ్ళం.చావైన బ్రతుకైన ఒకరికి ఒకరు అను కదం తొక్కిన వాళ్ళం.తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రంలో ఎక్కడ ఉద్యమం జరిగినా ఈటల వెంట నడిచి విజయవంతం చేశాం. అందుకే మంత్రి అయ్యాక మాకు ఏం కావాలన్నా చేసి పెట్టారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి జరిగిందో అంత అభివృద్ధి చేశారు. జమ్మికుంట హుజురాబాద్ కమలాపూర్ లో పెద్ద పెద్ద హాస్పిటల్ కట్టించారు. కమలాపూర్ దుబ్బలమీద ఎడ్యుకేషన్ హబ్ పెట్టించారు. 5 వ తరగతి నుండి డిగ్రీవరకు సంక్షేమ హాస్టల్స్ తో కూడిన విద్యాసంస్థలు కార్పొరేట్ స్కూల్స్ తరహాలో కట్టించారు. కమలాపూర్ కాలేజీకి తెలంగాణ స్టేట్ లోనే డిమాండ్ ఉంది.జమ్మికుంట అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ, మైనారిటీ, సోషల్ వెల్ఫేర్, కస్తూర్బా స్కూల్స్.వీణవంక, టేకుర్తిలో మోడల్ స్కూల్స్ ఇలా ఎన్నో.. 19 చెక్ డ్యాములు కట్టించి కరువు మావైపు కన్నెత్తి చూడకుండా చేసింది ఈటల రాజేందర్. కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సాయం చేయడం తప్ప మోసం చేయడం తెలియని మా ఆత్మీయుడు. నియోజకవర్గంలో ప్రతి గడప ఏదోక విధంగా ఆయన సాయం పొంది ఉంటారు. చదువు కోసం, వైద్యం కోసం అడగకపోయినా సాయం చేసిన వ్యక్తి ఈటల రాజేందర్ . అందుకే నాయకులు అమ్ముడు పోయినా మా ప్రజలందరూ ఆయనకు అండగా ఉండి గెలిపించాము.ఎన్నికల ప్రచార కమేటీ చైర్మన్ గా సొంత నియోజకవర్గాలను వదులుకొని బీజేపీని గెలిపించడానికి రాష్ట్రమంతా ఈటల తిరుగుతుంటే ప్రత్యర్థులతో చీకటి ఒప్పందాలు చేసుకొని హుజూరాబాద్ లో బీజేపీనీ ఓడించి ఈటలను హుజూరాబాద్ కి దూరం చేయాలనే కుట్రలు ఇప్పుడిప్పుడే ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. నిన్న మొన్నటి ఎపిసోడ్ లో సంబంధం లేని కౌశిక్ రెడ్డి వచ్చి ప్రెస్ మీట్ పెట్టడంతో మీ చీకటి ఒప్పందాలు మాకు అర్థం అవుతున్నాయి.కారణం ఏదైనా ఈటల మల్కాజ్గిరి కి వచ్చారు. గెలిచారు. అక్కడ అందరూ కలిసి పనిచేస్తున్నారు కదా. బీజేపీ వర్గమే తన వర్గంగా ముందుకు సాగుతున్నారు కదా.. అక్కడ కమిటీల్లో ఎవరు ఉండాలని పట్టుబట్టలేదు, ఎవరైనా మనవారు అని భావించారు. మరి మీకెందుకు జ్ఞానం లేకుండా కట్టర్ బీజేపీ అని చెప్పుకునే మీరు ఎందుకు విభజించి పాలిస్తున్నారు. మేమందరం పని చేయకపోతే హుజురాబాద్ లో 76 వేల ఓట్లు ఎలా వస్తాయి? అంటే నీకు కావాల్సింది బీజేపీ ఎదగడం కాదు, నేను ఎదగాలి, నా వర్గమే ఉండాలి అని అనుకోవడమే సమస్యకు మూల కారణం. వ్యక్తి కాదు పార్టీ ముఖ్యం



అని పైకి చెప్పడం పని చేసేది మాత్రం వ్యక్తిగత ప్రయోజనం కోసమే. తనను కాదన్న వారిని తొక్కిపడవేయడమే లక్ష్యంగా పెట్టుకున్న మీరు పార్టీని భ్రష్టు పట్టిస్తున్న మాట వాస్తవం కాదా? మీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎంతమందిని బలిచేస్తారు. ఇద్దరు సైకోలు కలిసి ధర్మాత్ముని మీద నిందలు వేస్తున్నారు. ధర్మం కోసం అని చెప్పి ధర్మ విరుద్ధమైన పనులు చేస్తున్నారు. ఎప్పటికైనా విజయం ధర్మానిదే. ఈటల రాజేందర్ కి హుజురాబాద్ కి ఏం సంబంధం అని ప్రశించడమంటే అంతకంటే మూర?త్వం లేదు. తల్లికి బిడ్డకు ఉన్న సంబంధం మాది. ఇంకో సారి ఇలా మాట్లాడితే ఖబర్దార్ కౌశిక్ రెడ్డి అని హెచ్చరించారు .

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారించాలి

**పోరాట కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత..**

తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ :

ఉద్యోగ, ఉపాధ్యాయ రంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఫరూఖ్ నగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రోజాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రధానంగా, అన్ని క్యాడర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేయాలని కోరారు. జిహెచ్ఎంఎ, ఎస్.ఏ, పిఎస్ హెచ్ఎం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, జీవో నెంబర్ 25ను సవరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చూడాలని, 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచర్ ఉండాలని నొక్కి చెప్పారు. ఉన్నత పాఠశాలల్లో



సబ్జెక్టుల వారీగా టీచర్ పోస్టులు కేటాయించాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్ అయిన ఉపాధ్యాయుల పెన్షనర్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని కోరారు. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు ఏకీకృత సర్వీస్ నిబంధనలను రూపొందించాలని, డిఈఓ, డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ పోస్టులు, బిఎడ్ కళాశాలల్లో అధ్యాపకుల ఖాళీలలో శాశ్వత నియామకాలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ కోరింది. జూనియర్ లెక్చరర్ పదోన్నతులలో స్కూల్ అసిస్టెంట్లకు 40% వాటాను పునరుద్ధరించాలని, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులు, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ డిఈఓ పోస్టులు, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగంలో ఎస్జీవోల జోక్యాన్ని నివారించాలని, అర్హత లేని ఆరోపణలు ఉన్న డీఈఓలను తొలగించాలని, దీర్ఘకాలంగా ఒకే జిల్లాలో ఉన్న వారిని బదిలీ చేయాలని తదితర డిమాండ్లను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ వినతిపత్రంలో పొందుపరిచింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు కె.వెంకటయ్య, ఎన్.నర్సింహులు గౌడ్, శంకర్, బి.కృష్ణయ్య, రవీంద్రనాథ్, బిజిలి సత్యం, చంద్రశేఖర్, శివరాములు, చంద్రశేఖర్, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు..

## పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే "పాయం"...!!



సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన స్థానిక కాంగ్రెస్ నాయకులు "ఇంగువ రమేష్" పారిశ్రామికప్రాంతం...అధిక జననివాసం అనునిత్యం రద్దీగుండే సారపాక పట్టణం, గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ సిబ్బందిగా పనిచేస్తున్న సుమారు 120బిమంది కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను "అలాగే.... పంచాయతీ కార్మికులకు ఇచ్చే నెలవారీ జీతాలు సరైన సమయంలో అందేలా కృషిచేయాలని కేవలం రూ.9500/- వేతనంగా ఇస్తున్న కార్మికుల జీతభత్యాలను, వారి కష్టానికనుగుణంగా, శ్రమకు ఫలితంగా సారపాక అభివృద్ధిలో అనునిత్యం భాగస్వామ్యులుగా నిలుస్తున్న కార్మికుల జీతాలను పెంచేలా కృషిచేయాలని గౌ!! ఎమ్మెల్యే గారికి ప్రతిపాదించగా వెంటనే స్పందిస్తూ.....గౌరవ జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఎ పిఓ గార్లతో మాట్లాడి వారి జీతాభత్యాలను రూ.10350/-కి అమలయ్యేలా ప్రత్యేకంగా కృషిచేసిన నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారి కృషిపట్ల మరియు ఈ సమస్యలపై ప్రత్యేక చొరవ చూపిన సారపాక స్థానిక కాంగ్రెస్ నాయకులు "ఇంగువ రమేష్" గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన పంచాయతీ పారిశుధ్య కార్మికులు...!!

## ఘనంగా కలవకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు..



తొలిఅడుగు న్యూస్ గుండాల, జూలై 24

గుండాల మండల కేంద్రం లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని సిబ్బందికి, రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి, మండల యువజన అధ్యక్షులు సయ్యద్ అజ్జు, ఎస్టీ సెల్ నాయకులు పొంబోయిన సుధాకర్, మండల అధికార ప్రతినిధి డాక్టర్ రాము, గడ్డం వీరన్న, గంగాధరి ప్రమోద్, సనప రవి, బొమ్మెర్ల పద్మారావు, బొమ్మెర్ల సతీష్, మోకాళ్ళ అనిల్, కుంజ సుధాకర్, వాగబోయిన బాటయ్య, బొమ్మెర్ల శ్రీకాంత్, రామటెంకి అనిల్, గుండాల మండలం సోషల్ మీడియా అధ్యక్షులు మోకాళ్ళ పవన్ కళ్యాణ్ దొర తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మాజీ రాజ్యసభ సభ్యులు వోడితల రాజేశ్వర్ రావు వర్ధంతి



తొలిఅడుగు ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :

హుజురాబాద్ మండలం సింగాపూర్ ముద్దుబిడ్డ మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ వోడితల రాజేశ్వర్ రావు వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రం సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న వోడితల రాజేశ్వర్ రావు విగ్రహానికి పూలమాలవేసి గురువారం రోజున ఘనంగా నివాళులర్పించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ స్వర్గీయ వోడితల రాజేశ్వర్ రావు హుజురాబాద్ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు శాసనసభ్యులుగా, శాసనమండలి సభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా విశిష్ట సేవలు అందించారు వారి అడుగుజాడ లలో హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత యువ నాయకుడు కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు గత సంవత్సరం నర క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోటీచేసి ఓటమిపాలైనప్పటికీ కూడా అధైర్య పడకుండా నిరంతరం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు వారధిగా పనిచేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ సహకారంతో హుజురాబాద్ నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు శాయంపేట సర్పంచ్ ఆకనపల్లి సుజాత భద్రయ్య మ్యా కమల్ల అశోక్ రామిడి సూర్య తేజరెడ్డి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ సంధాని తదితరులు పాల్గొన్నారు.

తొలిఅడుగు
UDYAM - TS-25-0027265
తెలుగు దిన పత్రిక

# మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత

**హుజురాబాద్ బస్ స్టాండ్ సందర్శకుల సమస్యలు పరిష్కరిస్తాం.**
**ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం.**
**బండి ట్రాప్ లో ఈటల,ఈటెల ట్రాప్ లో బండి కాదు,బీజేపీ ట్రాప్ లో కౌశిక్ రెడ్డి పడుతున్నాడు.**
**స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం.**






తొలి అడుగు ప్రతినిధి జులై 24. హుజురాబాద్

ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని బస్ స్టాండ్ ను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా బస్ స్టాండ్ లో ఉన్న పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి,పరిష్కరిస్తానని తెలిపారు.అనంతరం ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పెట్టిన తర్వాత ఇప్పటివరకు 200 కోట్ల మంది మహిళలకు ఉచిత టికెట్ లను ఇచ్చామని,6,800 కోట్ల ప్రయాణ చార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని,ఇదొక చరిత్ర అని అన్నారు.హుజురాబాద్ డిపో పరిధిలో దాదాపు 1,34,02,821మందికి సుమారు 53 కోట్లు ప్రయాణ ఛార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని అన్నారు.బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లో చేసి చూపెట్టింది అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని,విమర్శించనవారే కితాబు ఇస్తున్నారని అన్నారు.మహిళలను ఆర్థికంగా చేయూత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో మహిళా సంఘాలకు బస్ నడుపుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం నుండి కల్పించామని అన్నారు.విజయవంతంగా పథకాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృత్తతలు తెలిపారు.

**దళిత బంధు ఆపింది కౌశిక్ రెడ్డి..**

దళిత బంధు విషయంలో కౌశిక్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నాడని,ఉప ఎన్నికల సమయంలో ప్రారంభమైన దళిత బంధు పథకం హుజురాబాద్ నియోజకవర్గంలో అందరికి ఇవ్వకుండా కౌశిక్ రెడ్డి కుట్రలు చేశారని అన్నారు.ప్రభుత్వ విప్ గా,ఎమ్మెల్సీ గా ఉండి ఆనాడు దళిత బంధు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని అన్నారు.కేవలం ఓట్ల రాజకీయం కోసం వారిని వాడుకున్నారే తప్ప వారి అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోపే దళిత సంఘాల నాయకులకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వ పెద్దలకు ఈ సమస్యపై పలు దఫాలు చర్చించగా గత జనవరిలో ఫ్రీజింగ్ ఎత్తివేశామని,ప్రభుత్వంలో ఉండి చేయలేక ఇప్పుడు మా ప్రభుత్వం చేస్తుంటే కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నాడని,దళితులు ఎవరు అధైర్యపడిద్దని,ఆలస్యమైన అర్హులైన ప్రతి లబ్దిదారునికి దళిత బంధు నిధులు అందజేస్తామని,దళారులను నమ్మి మోసపోవద్దని అని అన్నారు.

**ఇల్లిస్తాం,ప్రభుత్వ పథకాలను అందరికీ అందజేసేలా కృషి చేస్తా.**

ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని,ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మింగుడు పడడం లేదని,అధికారంలో ఉన్నప్పుడు ఒక్క ఇళ్ళు అయినా హుజురాబాద్ పేద ప్రజలకు ఇచ్చాడా అని ప్రశ్నించారు?కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా పంచలేదని,ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో 3500 ఇళ్లను మొదటి విడతగా అందజేశామని,బేస్మెంట్ వరకు పూర్తైన ఇళ్లకు డబ్బులు కూడా పడ్డాయని,మొదటి కౌశిక్ రెడ్డి కళ్ళు పెద్దగా చేసి చూస్తే ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలు కనిపిస్తాయని అన్నారు.కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరలో మరమ్మతులు చేసి లబ్ధిదారులకు అందిస్తామని అన్నారు.సన్నబియ్యం,రేషన్ కార్డులు,ఆరోగ్య శ్రీ,రైతు భరోసా,రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని అన్నారు.

**బీజేపీ ట్రాప్ లో కౌశిక్ రెడ్డి,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం..**

బీజేపీ నాయకులు బండి సంజయ్,ఈటల రాజేందర్ మధ్య జరుగుతున్న అంతర్గత పార్టీ విషయాల్లో కౌశిక్ రెడ్డి దూరడం చూస్తే బీజేపీ ట్రాప్ లో కౌశిక్ రెడ్డి పడుతున్నాడని అందుకే బండి సంజయ్ కు మద్దతుగా మాట్లాడుతున్నాడని ప్రణవ్ ఆరోపించారు.
బీజేపీ,బీఆర్ఎస్ దొందూ దొందే అని ఎలక్షన్ నుండి చెప్తున్న అని ఇప్పుడు కౌశిక్ రెడ్డి మాట్లాడడం చూస్తుంటే నిజమని తెలుస్తుందని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 5 మండలాల్లో,2 పట్టణాల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని అన్నారు.హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందనీ ధీమా వ్యక్తం చేశారు.

# హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను వేధించిన వారినీ వదిలిపెట్టం

**బీసీ బిల్లు పై నోరుమెదపని కౌశిక్ రెడ్డిని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు రాళ్లతో కొట్టే పరిస్థితి వస్తుంది**
**పీసీసీ ఉపాధ్యక్షుడు ఎమ్మెల్సీ డా.బల్మూర్ వెంకట్ మాస్ వార్నింగ్**

తొలిఅడుగు ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం :

పీసీసీ ఉపాధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి హుజూరాబాద్ నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కు గురువారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ నాయకులను వేధిస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి స్వయంగా నియోజకవర్గానికి ఏమీచేయలేకపోయినా కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు అందించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కమలాపూర్ లో ప్రజలకు కల్యాణలక్ష్మి చెక్కులు అందిస్తే స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెక్కుల కాలం పూర్తి అయిపోయిన తర్వాత ఇచ్చాడంటే ఎంత నిర్లక్ష్యమో అర్థం చేసుకోవచ్చునని ఎద్దేవ చేశారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిపోయిందని కారుకు ఉన్న నాలుగు చక్రాలను నలుగురు పీక్కు పోయారని కారు డ్రైవర్ ఫామ్ హౌస్ లో పన్నాడని ఇకనైనా కౌశిక్ రెడ్డి ఇతర పార్టీల గురించి మాట్లాడడం మానేసి తన పార్టీలో ఉన్న పరేషాన్ పట్టించుకోవాలని సూచించారు .ఇకనైనా బిఆర్ఎస్ పార్టీ బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్లపై స్పందించకుంటే కౌశిక్ రెడ్డిని నియోజకవర్గంలోని బీసీలు రాళ్లతో కొట్టి తరిమేసే పరిస్థితి వస్తుందని తీవ్రంగా దుయ్యబట్టారు .

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీయె గెలుస్తుందని ,పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తుంచుకొని నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ నాయకులతో కలిసి గెలిపించుకునే బాధ్యత మాదే అని అన్నారు . అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా, నియోజకవర్గ బాధ్యులు, జిల్లా నేతలను కలుపుకుని గెలిపించడానికి కృషి చేస్తానని, చెప్పారు.





**ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా ....**

చుట్టూ 100 గ్రామాల నుండి వైద్యం కోసం వచ్చే జమ్మికుంట ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని ,ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి ఆస్పత్రిలో కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయిస్తానన్నారు .వ్యాపార కేంద్రమైన జమ్మికుంట నుండి హైదరాబాదుకు లోగడ నిత్యం బస్సులు నడిచేవని వాటిని కూడా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి బస్సుల పునరుద్ధరణకు చొరవ చూపిస్తానని ,బస్సులు ప్రారంభమైన మొదటి రోజు తానే స్వయంగా హైదరాబాద్ నుండి జమ్మికుంటకు బస్సులో ప్రయాణిస్తానని జమ్మికుంట ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరుకాల వీరేశలింగం, పొనగంటి మల్లయ్య ,ఎగ్గని శ్రీనివాస్,ఎర్రబెల్లి రాజేశ్వరరావు,వోల్లాల శ్రీనివాస్,పొనగంటి రవి,కృష్ణమోహన్ ల తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పి వై ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడీగా పూనెం మంగయ్య ఎన్నిక

తొలిఅడుగు న్యూస్, గుండాల,జులై 24



ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ మంగళవారం పాల్వంచ పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ జనరల్ కౌన్సిల్లో గుండాల మండలం నడిమిగూడెం గ్రామానికి చెందిన పూనెం మంగయ్య ను ఆసంఘం యొక్క జిల్లా అధ్యక్షుడి గా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పూనెం మంగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఘోరంగా విఫలం అవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో 40 శాతానికి పైన ఉన్నటువంటి యువత ఉద్యోగ ఉపాధ అవకాశాలు లేక ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని వారు అన్నారు. ఎంతోమంది యువకులు ఉన్నతమైనటువంటి విద్యను అభ్యసించి నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం నోటిఫికేషన్ వచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే వైద్యం పేదవారికి అందని ద్రాక్షలా ఉందని వర్షాకాలం సంభవించడంతో అనేక వ్యాధుల బారిన పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తూ అన్ని సౌకర్యాలు పేద ప్రజలు కల్పించాలని వారు కోరారు. ఈనెల 27న హైదరాబాద్ పట్టణంలో జరిగే పివైఎల్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని యువతకు పిలుపునిచ్చారు.

## కట్ట మైసమ్మ తల్లికి వెండి కిరీటం బహూకరించిన ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు రోమియో రమేష్ దంపతులు

**మరియు ఆలయానికి టెంట్ హౌస్ సామాగ్రి మరియు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు..**



తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్

షాద్ నగర్ పట్టణంలో భగత్ సింగ్ కాలనీలో కట్ట పోచమ్మ మైసమ్మ అమ్మవారికి వెండి కిరీటము మరియు ఆలయానికి టెంట్ హౌస్ సామాగ్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు రోమియో రమేష్ దంపతులు..ఈ కార్యక్రమంలో అమావాస్య భాగంగా అమ్మవారికి అర్చన మహా మంగళ హారతి తీర్థ ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు నల్లమొని శ్రీధర్ రోమియో రమేష్ దంపతులకు ఘనంగా శాలువాతో సత్కరించారు.. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్,గౌరవ అధ్యక్షులు నల్లమోని బిక్షపతి, అందె రాజేశ్వర్,జీటి సంతోష్, రోమి రమేష్,అందె జంగరాజ్, మంచిర్యాల సురేష్, శ్రీనివాస్, భరత్,కృష్ణ,తరుణ్ కుమార్, శ్రీను, వెంకట్, రవి, మహేష్, అశోక్, అజయ్,సాయి, మహేష్, శేఖర్, బూర్గుల రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## డాక్టర్ పట్టా పట్టాడు.. స్వదేశానికి చేరాడు..

**జార్జియా నుంచి ఇండియాకు చేరిన డాక్టర్ సాయి శశాంక్**
**ఘన స్వాగతం పలికిన బంధుమిత్రులు**

తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్



అవాంతరాలను దాటి మేధస్సును చాటి మొత్తానికి విదేశాల్లో డాక్టర్ పట్టా సాధించాడు.. విజయవంతంగా భారతావనిలోకి అడుగు పెట్టాడు. షాద్ నగర్ నివాసి అయిన డాక్టర్ జక్కుల సాయి శకాంక్ కు అతని బంధుమిత్రులు గురువారం ఘన స్వాగతం పలికారు. పట్టణానికి చెందిన యువకుడు సాయి శశాంక్ జార్జియా దేశం నుంచి ఎంబీబీఎస్ చదువు పూర్తిచేసుకుని పట్టాతో దేశంలో అడుగుపెట్టాడు. ఆయన 2018వ సంవత్సరంలో ముందు ఉక్రెయిన్ దేశానికి వెళ్లి నాలుగో సంవత్సరం వరకు అక్కడి ఎంబిబిఎస్ బోగో మొలైట్స్ నేషనల్ మెడికల్ యూనివర్సిటీలో చదివాడు. అయితే 2022 సంవత్సరంలో రష్యా, ఉక్రెయిన్ యుద్ధ నేపథ్యంలో భారత ప్రభుత్వం ఉక్రెయిన్ లోని ఎంబిబిఎస్ భారతీయ విద్యార్థులను దేశానికి తీసుకువచ్చారు. కాగా 2023 సంవత్సరంలో తన చదువును జార్జియా దేశానికి మార్చుకొని అక్కడి కౌకాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీలో చేరాడు. ఈ ఏడాది జూన్ 10వ తేదీ నాటికి ఎంబిబిఎస్ పరీక్షలు పూర్తిచేసుకుని ఎంబిబిఎస్ పట్టాతో తిరిగి వచ్చాడు. కాగా గురువారం శంషాబాద్ విమానాశ్రయంలో ఆయనకు సోదరుడు జె. నవతరుణ్, అక్క అనూష, బావ శంకర్, పెద్దమ్మ సువర్ణ, బావమరిది హరీష్ శశాంక్ కు స్వాగతం పలికారు. అదేవిధంగా తల్లిదండ్రులు జక్కుల శ్రీనివాస్, లక్ష్మి ఇంటిదగ్గర శశాంక్ స్వాగతం పనికి ప్రేమతో హత్తుకున్నారు. వైద్యవృత్తిలో అంకితభావంతో పనిచేసి ప్రజలకు సేవలు అందిస్తానని ఈ సందర్భంగా డాక్టర్ సాయి శశాంక్ తెలిపారు..

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

# మానవత్వం పరిమళించే..

**పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఔదార్యం**

**కేటీఆర్ జన్మదిన సందర్భంగా తల సేమియా బాధితులకు రూ. 3 లక్షల చెక్కు అందజేత**

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని అభినందించిన కేటీఆర్.. సామాజిక సేవలను ఉధృతం చేయాలని కేటీఆర్ పిలుపు**

**ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని అభినందించిన కేటీఆర్, మాజీ ఎంపీ కవిత**

**తెలంగాణ మార్గదర్శి కేటీఆర్ - ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**






**తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ :**

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని ఈ విషయంలో పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి నిరూపించారని, తల సేమియాతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తుల సహాయార్థం తన జన్మదినాన్ని పురస్కరించుకొని మూడు లక్షల రూపాయలు చెక్కు తన చేతుల ద్వారా అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకమరామారావు (కేటీఆర్) అభినందించారు. బిఆర్ఎస్ అధినేత కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లో జరిగిన జన్మదిన వేడుకలకు మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా హాజరయ్యారు. కేటీఆర్ చేతుల మీదుగా 3లక్షల చెక్కును ఎమ్మెల్సి నవీన్ రెడ్డి తల సేమియా వ్యాధిగ్రస్తులకు చెక్కును అందజేశారు. మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోతు కవిత తదితరులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వెంట ఉన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సి నవీన్ రెడ్డిని అభినందిస్తు ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. తల సేమియా వ్యాధిగ్రస్తులను సామాజికంగా ప్రతి ఒక్కరు ఏదో ఒక విధంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని కేటీఆర్ సూచించారు. తన జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున సామాజిక సేవ కార్యక్రమాలు ఆర్థికంగా ఇతర రూపకంగా చేపట్టిన అభిమానులకు పార్టీ ప్రజాప్రతినిధులకు అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వ్యాధి గ్రస్థులకు వైద్య సహాయర్థం ఉమ్మడి పాలమూరు జిల్లా తరఫున 3 లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు ద్వారా కేటీఆర్ చేతుల మీదుగా అందజేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆయన తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు కేటీఆర్ ఎన్నో జరుపుకోవాలని రాష్ట్రానికి మార్గదర్శక నిలవాలని తెలంగాణ అభివృద్ధి విషయంలో ఒక దిక్సూచిగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయేది తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ కవిత నవీన్ కుమార్ రెడ్డిని అభినందించారు..

# ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు 14వ వర్ధంతి వేడుకలు

**మా తాత వొడితల రాజేశ్వర్ రావు ఆశయాలను కొనసాగిస్తా .**

**హుజురాబాద్ నియోజకవర్గం లో వున్నా బడుగు,బలహీన వర్గాల నిరుపేద కుటుంబాల అభ్యున్నతి చెందేవరకు నా ప్రయాణం ఆగదు .**

**హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు మరింత సేవలు చేస్తా.**

**తాత కు తగ్గ మనువాడిగా నిరంతరం ప్రజా సేవలో ఈ జీవితం హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు అంకితం .**

**కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు**

**తొలి అడుగు ప్రతినిధి హుజురాబాద్**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, దివంగత ఎంపీ వొడితేల రాజేశ్వరరావు 14వ వర్ధంతిని హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ లో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మనవడు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితెల ప్రణవ్ మాట్లాడుతూ రాజ్యసభ సభ్యునిగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా అనేక సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అని, వారి బాటలో నడుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. పేద కుటుంబంలో జన్మించిన వారు విద్యకు దూరం కావొద్దని ఆలోచించిన వ్యక్తి రాజేశ్వర్ రావు అని, ఆనాటి ప్రధానమంత్రి పివీ.నరసింహరావుకు చేదోడు వాదోడుగా ఉండి ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తన వంతు సహాయం చేసి రాజకీయ చతురత ప్రదర్శించారని ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు. తాత వారసుడిగా ఆయన ఆశయాలను



కొనసాగిస్తూ విద్య, వైద్య విషయంలో ముందుండి పేద ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అభిమానులు, నాయకులతో, కార్యకర్తలతో కలిసి ప్రణవ్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో దేశిని కోటి , జమ్మికుంట



పట్టాన అధ్యక్షులు సుంకరి రమేష్ , జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ చెర్మన్ స్వప్న సదానందం , వైస్ చెర్మన్ సతీష్ రెడ్డి , హుజురాబాద్ ,జమ్మికుంట, కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, సింగిల్ విండో చైర్మన్లు, రాజేశ్వరరావు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో వైద్య శిబిరం

**తొలిఅడుగు ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం:**

ఈరోజు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధి అంబేద్కర్ కాలనీలో డాక్టర్ మహోన్నత పటేల్ మరియు మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో 54మంది కాలనీ ప్రజలకి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరిగినది. 4 గురు జ్వర పీడితులకు రక్త నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించనైనది. ఈ శిబిరానికి వచ్చిన ప్రజలకు అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ కాలనీ వాస్తవ్యులకు సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత మరియు డ్రైడే ప్రత్యేకత గురించి దోమల నివారణ మరియు అవి కుట్ట కుండా తీసుకోవలసిన జాగ్రత్తలను కాలనీ ప్రజలకు అవగాహన కల్పించనైనది. ఈ కార్యక్రమములో డాక్టర్ మహోన్నత పటేల్,మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్,హెల్త్ సూపర్ వైజర్స్ రత్నకుమారి అరుణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్,ఏఎన్ఎంలు మంజుల, రజిత మరియు ఆశా కార్యకర్తలు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**తొలిఅడుగు న్యూస్ గుండాల జులై 24**

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారి పోరాటాల్లో భాగంగా ఈరోజు గుండాల మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) ఆధ్వర్యంలో గుండాల తాసిల్దార్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది, విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని జీవో నెంబర్ 25 ను సవరించాలని 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను సత్వరమే విడుదల చేయాలని పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తదితర 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి అందజేయడం జరిగింది

## కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**కమ్మదనం గ్రామ బిఆర్ఎస్ యూత్ ప్రసిడెంట్ గులాబ్ శ్రీను**

**తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ :**



గురువారం పుట్టినరోజు జరుపుకుంటున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటి శాఖ మంత్రి కే. తారక రామారావు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కమ్మదనం గ్రామ యూత్ ప్రసిడెంట్ గులాబ్ శ్రీను.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవతరం నాయకుడు, ప్రజల మనసులు గెలుచుకున్న జన హృదయ నేత, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో మీ నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని, మీకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు...

## ఘనంగా కేటీర్ జన్మదిన వేడుకలు



**తొలిఅడుగు ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు 49వ జన్మదిన వేడుకలను తాజా మాజీ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ తెలంగాణ రాష్ట్రానికి ఆయన గత ప్రభుత్వంలో ఐటీ మంత్రిగా పనిచేసి ఇంతమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించ రాణి అలాంటి గొప్ప నాయకుడికి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఈ సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని రాజేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పింగిళి రమేష్ , పొనగంటి సంపత్ , దిలీప్ , భాస్కర్ ,మరియు జమ్మికుంట మున్సిపాలిటీ లో ని బి.ఆర్.ఎస్ పార్టీ తాజా మాజీ కౌన్సిలర్లు , వార్డు అధ్యక్షులు , పార్టీ నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు

## గూడ జగదీశ్వర్ శర్మ జన్మదినాన్ని పురస్కరించుకుని అన్న వితరణ

**తొలిఅడుగు ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం**



వీణవంక మండల వాస్తవ్యులు జ్యోతిష్య బ్రహ్మ, పూజ్యులు, శ్రీ గూడ జగదీశ్వర్ శర్మ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన జన్మదిన వేడుకలు హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ రోజు వారి పేరు మీద అన్నదాన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, వారు మరెన్నో జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని వాసవి అన్నపూర్ణ సేవా సమితి హుజురాబాద్ వారు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, వాసవి అన్నపూర్ణ సేవా సమితి నాయకులు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

# ఎన్నికల హామీలు తుంగలో తొక్కారు

ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు...

తొలి అడుగు దినపత్రిక : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. మండపేట

చంద్రబాబు ఎన్నికల హామీలు తుంగ లో తొక్కారని మండపేట నియోజకవర్గం వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. రాయవరం మండలంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అధ్యక్షతన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నేత చంద్రబాబు నాయుడు, జనసేన నేత పవన్ కళ్యాణ్‌లు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని తోట త్రిమూర్తులు విమర్శించారు. చంద్రబాబు హామీలను తుంగలో తొక్కారని ఆరోపించారు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు యాత్రలు వంటి పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను గాలిలో మేడలు కట్టి మోసం చేశారని ఆయన విమర్శించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు బాండ్ల రూపంలో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామానికి వెళ్లి కూటమి ప్రభుత్వం హామీలను ఎలా అమలు చేయలేదో ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. గతంలో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను వివరించిందని, అదే విధంగా ఇప్పుడు కూటమి ప్రభుత్వం వైఫల్యాలను బహిర్గతం చేయాలని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం ఇంటింటికీ రేషన్‌ను ఆపేసి, 24 గంటలూ మద్యం అందుబాటులో ఉంచుతోందని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో తప్పుడు కేసులు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. 2014లో రుణమాఫీ హామీ ఇచ్చి చంద్రబాబు మోసం చేశారు. ఇప్పుడు కూడా అదే తరహాలో మోసాలు చేస్తున్నారని ఆయన



విమర్శించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను మాత్రమే అమలు చేస్తారని, ఆయన హామీలు నిజాయితీగా ఉంటాయని తోట గుర్తు చేశారు. అధికారులు వైఎస్ఆర్‌సీపీ ప్రజాప్రతినిధులతో సహకరించకుండా కూటమి ప్రభుత్వం కనుసన్నల్లో పరిపాలన సాగిస్తోందని ఆరోపించారు. ఈ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యతిరేకించాలని ఆయన అన్నారు.నిజయోకవర్గ పరిశీలకులు కటకంశెట్టి ఆదిత్య మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అయితే చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేయడంలో గిన్నిస్ బుక్ రికార్డు స్థాయిలో ఉన్నారని విమర్శించారు. పటిష్టమైన గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి, క్యూ అర్ కోడ్ ద్వారా కూటమి ప్రభుత్వం మ్యానిఫెస్టోన రీకాల్ చేసి, బాబు చేసిన మోసాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.మండల వైసిపి కన్వీనర్ వెలగల సత్యనారాయణ రెడ్డి రాష్ట్ర వైసిపి కార్యదర్శి కర్రి పాపారాయుడు ఎంపీపీ నౌడు వెంకటరమణ, వైస్ ఎంపీపీ కర్రి విజేత, వైస్ ఎంపీపీ శ్రీను, సత్తి వెంకట రెడ్డి, చింతా సుబ్బారెడ్డి, పసలపూడి సర్పంచ్ కడలి పద్మావతి, చంద్రమల్ల రామకృష్ణ, అప్పారావు, వాసంసెట్టి వెంకటరావు (చిన్నా), ఆరిఫ్, సిరిపురం శ్రీను, పాలిక గోవిందు, పాలిక శ్రీను, ఎంపిటిసి పలివెల వెంకట ఆది లక్ష్మి, వైట్ల దొరయ్య, చిక్కాల శ్రీరాములు, పోతం శెట్టి సత్తిబాబు , బుద్ధాల రామకృష్ణ, మేడిశెట్టి దుర్గారావు, పలివెల మధు, సాధనాల శివ, యారామాటి వెంకన్న బాబు, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ పట్టణంలో ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



తొలిఅడుగు ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం :

కేటీఆర్ 49వ జన్మదిన వేడుకలను పట్టణ అధ్యక్షుడు కొలిపక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అన్ని వర్గాల అభ్యున్నతికి కేటీఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఇరుమళ్ళ రాణి సురేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగెం ఐలయ్య, మాజీ కౌన్సిలర్లు అపరాజ ముత్యంరాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, కే రమాదేవి రోశెందర్, గనిశెట్టి ఉమా మహేశ్వర్, నరేష్, కృష్ణ, ఇమ్రాన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## కమలాపూర్ మండలంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



తొలి అడుగు ప్రతినిధి కమలాపూర్

లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు తక్కెళ్ళపల్లి సత్యనారాయణ రావు జెడ్పిటిసి లక్ష్మణరావు బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తండ్రికి తగ్గ తనయుడు.మరియు ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ. కాబోయే ముఖ్యమంత్రి అని 49 వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భీంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బైసా శ్రీనివాస్. యూత్ ప్రెసిడెంట్ పేరవేన కుమార్ తదితరులు పాల్గొన్నారు

## తారక రామారావుకి 49వ పుట్టినరోజు శుభాకాంక్షలు

తొలి అడుగు ప్రతినిధి కమలాపూర్ మండలం శ్రీకాంత్



కమలాపూర్ మండల భీంపల్లి గ్రామ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చచ%వఞ% చచ ఉప సర్పంచ్ బైస శ్రీనివాస్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల భీంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బైసా శ్రీనివాస్ కెసిఆర్ తనయుడు ఐటి శాఖ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు 49వ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి రాబోయే కాలంలో ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు బైస శ్రీనివాస్ మాట్లాడుతూ తన నాయకత్వంలో పనిచేయడం సంతోషంగా ఉందని రాబోయే కాలంలో ముఖ్యమంత్రి అయిన తర్వాత మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వివరణ ఇచ్చారు

## జమ్మికుంట పట్టణంలో భారీ వర్షాలు

జమ్మికుంట జులై 24:



గత రెండు మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు జమ్మికుంట పట్టణంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని సామాజిక కార్యకర్త మున్న ఓ ప్రకటనలో తెలిపారు. వర్షాలు కురిస్తే పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు ఇబ్బంది పడతారని, అలాంటి సమయంలో అధికారులు భారీ వర్షాల సూచనతో ముందస్తుగా ఆ ప్రాంతాల్లో ఉన్న వారికి సూచనలు ఇచ్చి వారిని అప్రమత్తంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రతి అధికారి వర్షాలు కురిసే సమయంలో ప్రజల దగ్గరికి వెళ్లి తగు జాగ్రత్తలు చెప్పి వారికి అవగాహన కల్పించాలని, వారు అధికారులను కోరుతున్నట్లు తెలిపారు. అలాగే వర్షాలు పడితే ఇబ్బందులు కలిగే కొన్ని ప్రాంతాలపై అధికారులు దృష్టి సాదించి ఇకముందు కాలంలో వరద ప్రభావం ఎక్కువైతే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి వార్డులలో మరమ్మత్తులు నిర్వహించి అవార్డులను అభివృద్ధి చేయవలసిందిగా అలాగే నాయకులు కూడా ఎన్నికల సమయంలోనే కాక ప్రజలకు సమస్యలు తెలుసుకుని ఇలాంటి సమయాలలో వారు ఇబ్బందులకు గురికాకుండా నాయకులు కూడా చొరవ తీసుకొని జమ్మికుంట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సామాజిక కార్యకర్త మున్న తెలపడం జరిగింది.

## నిధులు ఉన్న అభివృద్ధి సున్నా...




తొలి అడుగు దినపత్రిక : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,

కపిలేశ్వరపురం. మండల పరిషత్తు లో నిధులు ఉన్న, అభివృద్ధి మాత్రం శూన్యంగా ఉంది. మెజారిటీ సభ్యులు వైస్సార్సీపీ వారు కావడంతో అధికార ప్రభుత్వం నిధులు ఖర్చు చేయడం విషయంలో తార తమ్యం చూపిస్తున్నారు అనే విషయం పై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు 70 లక్షలు రూపాయల నిధులు మూలుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. మండల పరిధిలోని 19 గ్రామాల్లో కూడా సీసీ రోడ్లు, డ్రైన్లు , మరియు అనేక మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం నుండి నిధులు విడుదల అయ్యాయి. గ్రామల్లో చేపట్టే పలు అభివృద్ధి పనుల కోసం ఎంపీటీసీ సభ్యులు, చర్యలు చేపట్టాలని అధికారుల దృష్టికి ఈ విషయం పై ఎన్ని సార్లు చెప్పినా అధికారులు మాత్రం నిధులు విడుదల చేయడం లేదు.. ఈ విషయంలో అధికార పార్టీ, నాయకులు మోకాళ్ళు అడ్డుతున్నారని బహిరంగంగా నే విమర్శలు వినిపిస్తున్నాయి. దీని పై జిల్లా ఉన్నత అధికారులు దృష్టి పెట్టి, సమస్యను పరిష్కరించలని మండల ప్రజలు కోరుతున్నారు.

## వాడపల్లి వెంకన్న హుండీ ఆదాయం 1 కోటి 52 లక్షల 91 వేల 193 రూపాయలు

**47 గ్రాముల బంగారం, 1 కేజీ 600 గ్రాముల వెండి కూడా**

తొలి అడుగు దినపత్రిక : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. వాడపల్లి



కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామికి భక్తులు హుండీలో సమర్పించిన కానుకల నుంచి భారీ ఆదాయం లభించింది. 28 రోజులకు గాను రూ.1 కోటి 52 లక్షల 91వేల 193ల ఆదాయం వచ్చినట్లు డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు వెల్లడించారు. గురువారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి, శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలోని, ఆలయం బయట ఉన్న హుండీల తో పాటుగా అన్న ప్రసాదం హుండీలను సైతం తెరిచి లెక్కించారు. ఆలయ సిబ్బంది, శ్రీవారి సేవకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కానుకల లెక్కింపును ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు దగ్గరుండి పరిశీలించారు. వాడపల్లి వెంకన్నకు హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా నగదు రూపంలో రూ.1,26,78,200లు, అన్న ప్రసాదం హుండీల నుంచి రూ. 26,12,993లు లభించాయి.అలాగే భక్తులు సమర్పించిన కానుకల్లో 47 గ్రాముల బంగారం,1కేజీ 600 గ్రాముల వెండి లభించాయి. మలేషియా, యూఎస్ఏ, కువైట్, సౌదీ అరేబియా,ఖతార్, నేపాల్ దేశాలకు సంబంధించి 24 విదేశీ కరెన్సీ నోట్లు లభించాయి. ఈ మొత్తం కార్యక్రమానికి పర్యవేక్షణాధికారిగా మందపల్లి శ్రీ మందేశ్వర స్వామి వారి ఆలయం అసిస్టెంట్ కమిషనర్ డి సురేష్ బాబు వ్యవహరించారు. తనిఖీదారుగా టీవీఎస్ ఆర్ ప్రసాద్ వ్యవహరించారు.

## విద్యాలయాల్లో జాతీయ గీతాలాపన తప్పనిసరి చేయాలి...

తొలి అడుగు దినపత్రిక : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. మండపేట



అన్ని ప్రభుత్వ,ప్రైవేట పాఠశాలల్లో విద్యార్థులు ఉదయం వందేమాతరం ప్రతిజ్ఞ, సాయంత్రం జనగణమన జాతీయ గీతాలాపన చేయాలనీ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు, అంగన్వాడీ, కెజి టు పిజి వరకూ అందరూ వందేమాతరం జనగణమన ఆలపించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయితీ మెంబరునుండి ప్రతి రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు పర్యవేక్షించాలన్నారు. సంభందిత అధికారులకు ఆవీడియో అప్ లోడ్ చేసేలా ప్రభుత్వ నిభందనలు ఉండాలన్నారు. గతంలో అన్ని స్కూళ్లకు ఆటస్థలాలు కలిగి ఉండడంతో, విద్యార్థులు వచ్చినవెంటనే స్కూల్ సమయానికి బెల్ కొట్టడం, విద్యార్థులుచే ఉపాధ్యాయులు ముక్తకంఠంతో దేశభక్తి పాటలు పాడించేవారన్నారు. ప్రాథమిక, ఉన్నత స్థాయి పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలల్లో, రాష్ట్ర గీతం సరసన భారతదేశం నా మాతృభూమి, భారతీయులందరూ నా సహోదరులు, నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను అనే తెలుగు వాక్యాలు పిల్లల నోటి వెంబడి రావాలని కోరారు. అన్ని పాఠశాలల్లో ప్రతిజ్ఞ చేయించాలని కోరారు. అధికారులు,నాయకులు పర్యవేక్షించి, అన్ని విద్యాలయాల్లో తప్పక అమలు చేయాలని బీజేపీ ద్వారా డిమాండ్ చేశారు.

## మండల స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

**వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తమ్మన పిలుపు**

తొలి అడుగు దినపత్రిక:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం.



ఆలమూరులోని శ్రీవినాయక కన్వెషన్‌లో ఈనెల 26న నిర్వహించబోయే వైఎస్సార్‌సీపీ మండల స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు పిలుపునిచ్చారు. స్థానిక కన్వెషన్ హాలులో గ్రామ కమిటీ అధ్యక్షుడు రావాడ సత్తిబాబు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సమావేశానికి ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 26న నిర్వహించనున్న పార్టీ సమావేశానికి అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలపునిచ్చారు. ఈసందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులను ఎన్నుకోవడంతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయిలో పార్టీ పదవులు పొందిన నాయకులను ఘనంగా సత్కరించనున్నట్లు మండల కన్వీనర్ తమ్మన తెలిపారు. అలాగే ఏడాది కాలంలో అధికార కూటమి పార్టీ పాలన పరంగా విఫలమైన తీరును ప్రజలకు వివరించేందుకు పార్టీ శ్రేణులందరూ సమాయత్తం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ మండలస్థాయి సమావేశానికి మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి, జిల్లా పరిశీలకులు జక్కంపూడి విజయ లక్ష్మి పాల్గొంటారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు యనమదల నాగేశ్వరరావు, నామాల శ్రీనివాసు, నాంద్ర నాగమోహన్‌రెడ్డి, నాతి కుమార్‌రాజా, గుణ్ణం రాంబాబు, కోలా నాని, నాయుడు ప్రసాద్, చామకూరి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.